JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 320 09 గురువారం జూలై 2026 ఎడిటర్ గుంటపల్లిస్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

# ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన మంత్రులు



**జనసైన్యం సిటి**

నాగర్ కర్నూల్ జిల్లా 12 కోట్ల రూపాయల వ్యయంతో నూతన బస్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు.నాగర్ కర్నూల్ నుండి వనపర్తి వరకు ఆర్టీసీ సర్వీసులను ప్రారంభించిన మంత్రులు..

అనంతరం ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన మంత్రులు , ఎమ్మెల్యే , ముఖ్య నేతలు , అధికారులు .

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి,ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బస్ స్టేషన్ కు శంకుస్థాపన చేసుకున్నందుకు శుభాకాంక్షలు .నాగర్ కర్నూల్ లో బస్ స్టేషన్ కు శంకుస్థాపన చేసుకున్నాం..జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని ప్రారంభించుకున్నాం..ఉయ్యాలవాడ బీసీ గురుకుల పాఠశాల సందర్శించడం జరిగింది.మహా లక్ష్మీ ద్వారా 320 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేసి 11371 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారు..గత ప్రభుత్వంలో 55 రోజులు సమ్మె చేసి కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి చూసాం..రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో మంత్రుల బృందం మూడు రోజుల్లో వారి సమస్యలు పరిష్కారం చేశాం..కార్మికుల సంక్షేమం,సంస్థ అభివృద్ధి, ప్రయాణికుల సౌలభ్యం మూడు అంశాలను ప్రధానంగా తీసుకొని పోతున్నాం.10 ఏళ్ల లో ఒక్క బసు కొనుగోలు చేయలేదు..ఒక్క ఉద్యోగం నియామకం చేపట్టలేదు..ప్రజా పాలన ప్రభుత్వం లో ఆపరేషన్ లాస్ నుండి లాభాల్లోకి తీసుకొచ్చాం.చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న పీఆర్సీ ఇచ్చాం..బాండ్స్ ఇచ్చాం.. డీఏ లు ఇచ్చాం..కారుణ్య నియామకాలు చేపట్టాం.. కొత్త ఉద్యోగాలు ,కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నాం..సర్వీసు నుండి రిమూవ్ అయిన వారికి తిరిగి ఉద్యోగాలు ఇచ్చాం.10 వేల బస్సులు 65 లక్షల మంది ప్రయాణికులు ,30 లక్షల కిలోమీటర్లు ప్రతి రోజు నడుస్తుంది..హైదరాబాద్ నగరంలో కొత్తగా 375 రూట్ లలో ఆర్టీసీ బస్సులు నడుపుతూ కొత్తగా 7 లక్షల మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తున్నారు.ఇంకా ఎక్కడ అవసరం ఉన్న బస్ లు నడుపుతున్నాం..ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం.. రేషన్ కార్డులు కోసం చెప్పులు అరిగేలా తిరిగే పరిస్థితి ఉండే..నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశాం.. సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం..మహిళలకు చీరలు అందిస్తున్నాం..మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నాం..మహిళలకు ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశాం..రాష్ట్రంలో అప్పులు చేసి వడ్డీలు కడుతున్న పరిస్థితి ఉంది .ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుచుతాం.గురుకులాల్లో డైట్ కాస్మొటిక్ ఛార్జీలు పెంచడం జరిగింది .తెలంగాణ ఉద్యమంలో జూపల్లి కృష్ణారావు గారు రాజీనామా చేశారు..పార్లమెంట్ వేదికగా తెలంగాణ కోసం కోట్లాదినం .రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి రవాణా శాఖ కార్యాలయం ప్రారంభించుకున్నాం పోలీస్ ,రవాణా శాఖ కలిపి అరైవ్ అలైవ్ కార్యక్రమం చేపడుతున్నాం.ఓటరు సవరణ ప్రక్రియ జరుగుతుంది అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా తొలగిపోవద్దు ..

వెస్ట్ బెంగాల్,బీహార్ ఎన్నికలు చూసిన తర్వాత ఓటరు సవరణ ప్రక్రియ అనుమానాలు కలుగుతున్నాయి .బిఎల్ఏ, బిఎల్వో లతో సమన్వయం చేసుకొని సమ్మక్క సారక్క ల దగ్గర 150 కోట్ల తో అభివృద్ధి చేసుకున్నాం..సమ్మక్క సారక్క దగ్గర అధునాతన బస్ స్టేషన్ నిర్మిస్తున్నాం..పేద ప్రజల గుండె చప్పుడు తెలంగాణ ఆర్టీసీ..65 లక్షల్లో 35 లక్షల మంది ఉచితంగా మహిళలు ప్రయాణం చేస్తున్నారు.దేశంలోని అగ్రగామిగా తెలంగాణ ఆర్టీసీ నిలుస్తుంది.. బస్సులు అంటే మది అని ముందుకు పోతున్నారు.ఈసారి ఎల్ నినో ప్రభావంతో వర్షాలు రావని శాస్త్రవేత్తలు చెబుతున్నారు..వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలి.ఆరోగ్యంగా ఉండడానికి మంచి సూత్రాలు పాటించాలి..

మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్ కర్నూల్ జిల్లా లో ఈరోజు 16 కోట్లు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించారు..ఆర్టీసీ లో రోజుకు 65 లక్షల మంది బస్సులో ప్రయాణం చేస్తున్నారు..మహా లక్ష్మీ ద్వారా 11 వేల కోట్ల రూపాయలు మహిళలు పొదుపు చేసుకున్నారు ఆర్టీసీ లో పని చేసే ఉద్యోగుల కష్టాల్లో భాగస్వాములు అవుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక్కొకటిగా పరిష్కారం చేస్తున్నారు.అనాడు ఆర్టీసీ కార్పొరేషన్ ప్రైవేట్ పరం చేసి సంస్థను తీసేయాలని కుట్ర పన్నారు.. ఆర్టీసీ ఉద్యోగులను వేధించారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పొన్నం ప్రభాకర్ సారధ్యంలో నష్టాల నుండి ఆర్టీసీ లాభాల్లోకి తీసుకొస్తున్నారు..ఆర్టీసీ కార్మికుల డిమాండ్స్ ఒక్కొకటిగా నెరవేరుస్తున్నారు..సమాజంలో జనాభా దామాషా ప్రకారం న్యాయం జరగాలని బీసీ లకు రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం చట్టం చేయడం జరిగింది...సమస్య ఎక్కడ ఉన్నా ఏదైనా నేను ఉన్న అంటూ పొన్నం ప్రభాకర్ నిబద్ధత తో పని చేస్తారు .తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర పోషించారు.నిజాలను అబద్ధాలుగా అబద్ధాలను నిజాలుగా చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.గత ప్రభుత్వం 8.21 లక్షల కోట్ల అప్పు బకాయిలు చేశారు.. ఆ ప్రభుత్వం చేసిన అప్పు కు నెలకు 6 వేల కోట్ల వడ్డీ చెల్లిస్తున్నాం..పేద వాళ్ళకి 40 వేల కోట్లతో 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించడం జరుగుతుంది.. సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం ..200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం.. 2 లక్షల లోపు రుణమాఫీ చేశాం..సన్న వడ్లు కి 500 బోనస్ ఇస్తున్నాం.ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తుంది.

# ఘనంగా నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



వార్త లోపలి పేజీలో



రేణుక హారీష్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు



మొహమ్మద్ అల్ సాద్ కు జన్మదిన శుభాకాంక్షలు



దీపక్ బాబు కు జన్మదిన శుభాకాంక్షలు

# అసంఘటిత రంగ కార్మికుల హక్కుల కోసం ఏఐటియుసి నిరంతర పోరాటాలు




**జనసైన్యం సిటి**

అసంఘటిత రంగ కార్మికుల హక్కులను రక్షించడానికి నిరంతరం ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుందని ఏఐటియుసి కరీంనగర్ నగర సమితి రెండవ మహాసభలు బద్దం ఎల్లారెడ్డి భవన్ గణేష్ నగర్ లో 2వ మహాసభలు కిమ్మసారపు నరసయ్య అధ్యక్షతన జరిగినది .ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి టేకుమల సమ్మయ్య హాజరై మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం పోరాడి సాధించుకున్నటువంటి 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్సను తీసుకురావడం జరిగినది పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను సంస్కరణల పేరు హక్కులను కాలరాస్తు న్న కేంద్ర ప్రభుత్వం వెంటనే కేంద్ర నాలుగు లేబర్ కోడ్స్ లను రద్దుచేసి దేశంలోని అసంఘటిత రంగ కార్మికుల హక్కులను కాపాడాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానీ డిమాండ్ చేసినారు కార్మికుల హక్కుల కోసం నిరంతరం ఏఐటియుసి పోరాటాలు నిర్వహిస్తుందని అందులో భాగంగానే సెప్టెంబరు 6, 7, 8 తేదీల్లో కరీంనగర్ జిల్లాలో చరిత్రలో నిలబడే విధంగా రాష్ట్ర 4వ మహాసభలు జరుగుతున్నవి కావున ఈ రాష్ట్ర మహాసభల్లో జిల్లాల్లో ఉన్నటువంటి అసంఘటితరంగ కార్మికులతో పాటు ఉద్యోగ వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయం విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునివ్వడం జరిగినది. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ ఈ జిల్లాలోని అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు ఈ కార్యక్రమం అనంతరం కరీంనగర్ నగర సమితి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. కరీంనగర్ నగర అధ్యక్షులుగా కడారి బీరయ్య, ఉపాధ్యక్షులుగా జంగా తిరుపతి యాదవ్, ప్రధాన కార్యదర్శిగా కిమ్మ సారపు నరసయ్య, సాయక కార్యదర్శిలుగా బెజ్జంకి కాళిదాసు, జంగా శంకర్, కోశాధికారిగా జక్కుల ఆగయ్య, కార్యవర్గ సభ్యులుగా లంక దాసరి లక్ష్మణ్, కసిపోజుల , సంతోష్ సారీ, బోయిని రాజయ్య లను ఎన్నుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో అన్ని రంగాల కార్మికులు పాల్గొన్నారు..

# సీసీ రోడ్డు, సీసీ డ్రైన్‌ను ప్రారంభించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



**జనసైన్యం సిటి**

కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా 21వ డివిజన్‌లో రూ.39.80 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు మరియు సీసీ డ్రైన్ పనులను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు ప్రారంభించారు. అనంతరం నూతనంగా నిర్మించిన రహదారి, డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి పనుల నాణ్యతపై అధికారులకు పలు సూచనలు చేశారు.అదే సందర్భంగా 9వ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ చేపడుతున్న అభివృద్ధి పనులు ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు.వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. నగరంలోని ప్రతి కాలనీకి సమాన ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా రోడ్లు, డ్రైన్లు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులను చేపడుతున్నామని చెప్పారు.

ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను గుర్తించి సత్వరమే పరిష్కరించేందుకు నగరపాలక సంస్థ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రజల సహకారంతోనే కరీంనగర్‌ను పరిశు భ్రమైన, సుందరమైన, అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దగలమని అన్నారు.అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేసిన మేయర్, అధికారులు ప్రతి పనిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం స్థానిక ప్రజలు తమ ప్రాంతంలో నాణ్యమైన అభివృద్ధి పనులు చేపట్టినందుకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్‌కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ గారు, 21వ డివిజన్ కార్పొరేటర్ వరాల నర్సింగం , 22వ డివిజన్ కార్పొరేటర్ బండ రమణారెడ్డి , పడిశెట్టి భూమయ్య , మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# బిసిల కోసం ఈ రాష్ట్రంలో కేవలం కవితమ్మనే పోరాడుతుంది.

**జనసైన్యం సిటి**

కరీంనగర్ నగరంలో సుభాష్ నగర్ బుట్టి రాజారాం కాలనీలో తెలంగాణ రక్షణ సేన జిల్లా నాయకులు భాషవేణి రాజేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన జెండా పండుగలో భాగంగా ఎర్పాటు చేసిన జెండాను తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ ఆవిష్కరించి అనంతరం ఎర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కవితమ్మ నిత్యం ప్రజా సమస్యల పైనే పోరాటం చేస్తుందని వారు అన్నారు. కవితమ్మ బడుగు బలహీన వర్గాల కోసమే ఈ పార్టీని స్థాపించిందని బిసిలకు రాజకీయంగా సమాన వాట దక్కాలని అమె నిత్యం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద పోరాడుతుందని వారు అన్నారు. అంతేకాకుండా కవితమ్మ నాయకత్వంలో ప్రభుత్వం ఎర్పడిన తరువాత ఈ రాష్ట్రంలో ఉచితంగా విద్య, వైద్యం, కష్టాలు లేని రైతాంగం రైతు రాజును చెయ్యడం తోపాటు యువకులు నాలుగు లక్షల ఉద్యోగాలు సామాజిక న్యాయం, వంటి అయిదు హామీలతో ప్రజల శ్రేయస్సు కోసం కవితమ్మ నూతన రాజకీయ పార్టీని స్థాపించింది కానీ పాంచజన్యలతో వెన్నులో వనుకు పుట్టిన రాజకీయ పార్టీలు ఒకటై ఎలక్షన్ కమీషన్ అడ్డు పెట్టుకుని కుట్రలు కుతాంత్రలు చేస్తున్నారని వారు అన్నారు. ఎది ఏమైనా ఎన్ని కుట్రలు చేసిన కవితమ్మ పార్టీ ప్రజల గుండెల్లో స్థానం సంపాదిస్తుందని వారు అన్నారు.




ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కోర్ మ్యాకల తిరుపతి, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీరాముల రమేష్, ఆదివాసి విభాగం అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, చంటి శ్రీనివాస్, రత్నాకర చారి, మహిళా నాయకురాలు ఆసియా సుల్తానా, అలాగే 27వ డివిజన్ నాయకులు భాషవేణి భాను, ఎంద్ర శ్యామ్ , నెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఖాజామొయినుద్దీన్ కి జన్మదిన శుభాకాంక్షలు



సందీప్‌కు జన్మదిన శుభాకాంక్షలు

## ఫర్టిలైజర్ దుకాణంలో టాస్క్ ఫోర్స్ టీమ్ ఆకస్మిక తనిఖీలు



**జనసైన్యం సిటి**

ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు గ్రామంలోని ఫర్టిలైజర్ దుకాణంలో టాస్క్ ఫోర్స్ టీమ్ మండల వ్యవసాయ అధికారి మరియు ఎస్.ఐ ఇల్లంతకుంట ఆధ్వర్యంలో అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో భాగంగా స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డులు, ఇన్వాయిసులు పరి శీలించారు. విత్తనాల ఎక్స్పైరీ తేదీలను కూడా తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించేందుకు తని ఖీలు కొనసాగుతాయని తెలిపారు.పలు గ్రామాల్లో ఉన్న రైతులు అన్ని గ్రామాల్లో కూడా తనిఖీలు చేపట్టాలని రైతులు కోరారు..ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి జి. ప్రవీణ్ , ఎఎస్సై నేరెళ్ల రాజయ్యా , హెడ్ కాన్స్టేబుల్ ఆర్. కొమురయ్యారు పాల్గొన్నారు.

# కొత్తపుంతలు తొక్కుతున్న ప్రపంచ ఫ్యాషన్ టెక్నాలజీ

ఆచార్య : బుర్ర మధుసూదన్ రెడ్డి

**(09 జూలై "అంతర్జాతీయ ఫ్యాషన్ దినోత్సవం" సందర్భంగా)**



ప్రతి ఒక్కరు తమ ఫ్యాషన్ భావాలను వ్యక్తీకరించడానికి ఒక ప్రత్యేక మార్గాన్ని ఎంచుకుంటారు. ఒక్కొక్కరి వస్త్రధారణ ఒక్కో విధంగా ఉంటుంది. కులాలు, మతాలు, జాతులు, దేశాలు, ప్రాంతాలను బట్టి ఫ్యాషన్స్ మారుతుంటాయి. ఒక్కో జాతికి ఒక రకమైన విలక్షణ వస్త్రధారణ పద్దతులు ఉంటాయి. ఫ్యాషన్ ప్రపంచం, పరిశ్రమ చాలా పెద్దది. ఫ్యాషన్ టెక్నాలజీ క్షణక్షణం మారుతోంది. తరాలు మారిన కొద్దీ ఫ్యాషన్లు కూడా మారుతున్నాయి, కొన్ని సందర్భాల్లో వెర్రి పోకడలు కూడా సంతరించుకుంటున్నాయి. ప్రపంచ మానవాళి దృష్టిని తమ ఫ్యాషన్ల వైపుకు మరల్చుడానికి, ప్రత్యేక సౌందర్య భావాలను వ్యక్తం చేయడానికి, వారి వారి విభిన్న దుస్తులు లేదా ఉపకరణాలను ప్రదర్శించడానికి ఒక వేదికగా ప్రతి ఏట 09 జూలై రోజున "అంతర్జాతీయ ఫ్యాషన్ దినోత్సవం (ఇంటర్నేషనల్ ఫ్యాషన్ డే)" పాటించుట 2016 నుంచి ఆనవాయితీగా మారింది.

### ఫ్యాషన్ ప్రపంచం చాలా పెద్దది:

ఫ్యాషన్ రంగం చాలా పెద్దది. నేడు ప్రపంచ ఫ్యాషన్ పరిశ్రమ/మార్కెట్ దాదాపు 1.84 ట్రిలియన్ డాలర్ల వ్యాపారంగా మారింది. ప్రపంచ మానవ జనాభా 8 బిలియన్లకు సాలీనా దాదాపు 100 బిలియన్ల వరకు దుస్తులు ఉత్పత్తి అవుతున్నాయి. ప్రతి ఒక్కరికి సగటున ఒక ఏడాదికి 12 - 14 దుస్తులు కొనుగోలు చేస్తున్నారు. వస్త్ర ఉత్పత్తిలో అతి పెద్ద దేశంగా చైనా తొలి స్థానాన్ని ఆక్రమించింది. ఫ్యాషన్ పరిశ్రమ ద్వారా సృజన, ఆవిష్కరణ, సంస్కృతి, వేషధారణ, పలు రకాలు దుస్తులు, కేశాలంకరణ, అలంకరణ, ఆభరణాలు లాంటి పలు అంశాలు ఉంటాయి. ఫ్యాషన్ ప్రపంచంలో వ్యక్తులు, డిజైనర్లు, క్రియేటర్స్, మోడల్స్, స్టైలిస్ట్లు, ఇన్నొవేటర్స్, ట్రెండ్స్, ఇన్ఫుయెన్సర్స్ ద్వారా పలు రకాల ఫ్యాషన్స్ పుట్టుకొస్తున్నాయి, మార్కెట్‌ను ముంచేస్తున్నాయి. నిన్నటి ఫ్యాషన్ నేడు పాతబడిపోయి, నేటి ఫ్యాషన్స్ కోకొల్లలుగా పుట్టుకొస్తున్నాయి. ఫ్యాషన్ అంటే దుస్తులు మాత్రమే కాదని, ఇది ఒక హద్దులు లేని వింత ప్రపంచమని అర్థం అవుతున్నది. ఫ్యాషన్ రంగం అంటేనే సృజనశీలత, ఆవిష్కరణ, సంస్కృతికి వైవిధ్యం, ప్రత్యేక గుర్తింపు లాంటి అంశాలకు పుట్టిళ్లు. సామాజిక మార్పులు, కళలకు అపూర్వ వేదికగా అంతర్జాతీయ ఫ్యాషన్ దినం ఉపయోగపడుతున్నది.

### ఫ్యాషన్ టెక్నాలజీ - ఫ్యాషన్ డిజైనర్స్:

ఫ్యాషన్ డిజైన్ అంటే దుస్తులు, కొన్ని వస్తువులను అందంగా, వినూత్నంగా తీర్చి దిద్దే కళ అని తెలుసుకోవాలి. దీనిలో అవలంభించే పద్దతుల సమాహారాన్ని ఫ్యాషన్ టెక్నాలజీ అని పిలుస్తాం. మానవ అభిరుచులను బట్టి దుస్తులు, అలంకార వస్తువులను తయారు చేసే నిపుణులను ఫ్యాషన్ డిజైనర్స్ అంటాం. దుస్తులు, ఉపకరణాల రూపకల్పన, ఉత్పత్తిలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడాన్ని ఫ్యాషన్ టెక్నాలజీగా పిలుస్తున్నాం. ఫ్యాషన్ టెక్నాలజీలో ఫ్యాషన్ డిజైన్స్, వస్త్ర సాంకేతికత, ఫ్యాషన్ ఉత్పత్తులు, ఫ్యాషన్ మార్కెట్, రిటైల్ లాంటి పలు రంగాలు ఉంటాయి. నేటి డిజిటల్ యుగంలో కంప్యూటర్-సహాయ ఉత్పత్తి/డిజైన్స్, 3డి ప్రింటింగ్, ఆగ్మెంటెడ్ రియాలిటీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి పరిజ్ఞానాలు వాడబడుతున్నాయి. ఇవి ఫ్యాషన్ ప్రపంచ పరిశ్రమను మరింత సమర్థవంతంగా, సుస్థిరంగా, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా, ఆకర్షణీయంగా మార్చడంలో సహాయపడుతున్నది.

### అంతర్జాతీయ ఫ్యాషన్ దినోత్సవ వేడుకలు:

ఆధునిక పౌర సమాజ అభిరుచులకు అద్దం పడుతున్నది నేటి ఫ్యాషన్ పరిశ్రమ. మారుతున్న కాలంతో పాటు ఫ్యాషన్లు కూడా అత్యంత వేగంగా మారుతున్నాయి. ప్రతి ఏటా 09 జూలై రోజు నిర్వహించే అంతర్జాతీయ ఫ్యాషన్ దినం వేదికగా ప్రదర్శనలు, పోటీలు, సామాజిక మాధ్యమ అవగాహనలు, నూతన బ్రాండ్ల ప్రదర్శనలు, డిస్కౌంట్స్, స్థానిక బ్రాండ్ల ప్రోత్సాహం, కొత్త బ్రాండ్ల ప్రారంభం, ఫ్యాషన్ టెక్నాలజీ సృజనకారుల గుర్తింపు లాంటి కార్యక్రమాలను నిర్వహించవచ్చు. మానవ జాతి పుట్టుక నుంచి నేటి వరకు ఫ్యాషన్ రంగం కొత్తపుంతలు తొక్కుతూనే ఉన్నది. ఇదో వింత, విచిత్ర ప్రపంచం. పౌర సమాజంతో విడదీయరాని సంబంధం కలిగిన ఫ్యాషన్ ప్రపంచం నిన్నటి, నేటి, రేపటి తరాలకు తగిన విధంగా తమ ఉత్పత్తులను విడుదల చేస్తూనే ఉన్నాయి. అంతర్జాతీయ ఫ్యాషన్ దినోత్సవం-2026 ఇతివృత్తంగా "ఫ్యాషన్ ద్వారా ఐక్యత (యునిటీ త్రూ ఫ్యాషన్)" అనే అంశాన్ని తీసుకొని, ఈ వేదికగా మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా ప్రదర్శనలు నిర్వహిస్తూ మన దేశ ఐక్యత సాధనకు కృషి జరుగుతోంది.

ఫ్యాషన్ టెక్నాలజీ పెరగడం శుభ సూచకమే అయినప్పటికీ ఫ్యాషన్లు వెర్రితలలు వేయకూడదు, మన సాంస్కృతిక మూలాలను మరిచి పోకూడదు. మన ప్రాంత వాతావరణాన్ని, అవసరాలను, సందర్భాలను బట్టి మన వేషధారణ ఉండాలి. ఫ్యాషన్ పేరుతో అసహ్యకర రూపును పొందరాదని గమనించాలి.

# ప్రభుత్వ హామీ మేరకు 100 రోజుల్లో పెన్షనర్ల బకాయిలన్నీ అందజేయాలి



**జనసైన్యం సిటి**

అనేక ఉద్యమాలు, నిరసన కార్యక్రమాలు, ఆందోళనలు చేపట్టిన అనంతరం రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన బకాలన్నిటిని 100 రోజుల్లో చెల్లిస్తానని రాష్ట్ర ప్రభుత్వం జేఏసీకి ఇచ్చిన మాట నిలుపుకోవాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోహెడ చంద్రమౌళి,ప్రధాన కార్యదర్శి కొంపెల్లి బిక్షపతి అన్నారు.

రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఈరోజు (08. 07.2026) బుధవారం రోజున హైదరాబాదులోని రెవెన్యూ కార్యాలయం మూసారాంబాగ్ లో జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించి ప్రసంగించిన రాష్ట్ర అధ్యక్షులు కోహెడ చంద్రమౌళి మాట్లాడుతూ పెన్షనర్ల బకాయిలు పూర్తిగా చెల్లించాలని, ప్రభుత్వం రాష్ట్ర జేఏసీకి ఇచ్చిన మాట ప్రకారం రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన బకాయిలు 100 రోజుల్లో 6000 కోట్లు చెల్లిస్తానని మాట ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఇప్పటివరకు 4000 కోట్లు మంజూరు చేసిందని, రాష్ట్రవ్యాప్తంగా 26,000 మంది రిటైర్డ్ అయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు అందే వరకు ప్రతినెల 2000 కోట్లు చెల్లించాలని ప్రభుత్వానికి కోరారు. 2024 మార్చి నుంచి రిటైర్మెంట్ అయిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని, బకాయిలు అందక నిన్న జనగాం జిల్లాలో రిటైర్డ్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడని, అతని మరణంతో ఇప్పటివరకు 100 మంది బకాయిలు అందక చనిపోయారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రిటైర్మెంట్ అయిన వారికి వరుస క్రమంలో బకాయిలు చెల్లించాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంపెల్లి బిక్షపతి మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత అట్టహాసంగా ప్రవేశపెట్టిన ఎంప్లాయిస్ హెల్త్ స్కీం వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీధర్ల ధర్మేంద్ర, కందుకూరి దేవదాసు, ఆర్థిక కార్యదర్శి గంద్ర రవీందర్ రావు, అదనపు ప్రధాన కార్యదర్శి జనపాల వెంకటయ్య, పొనుగోటి కోటయ్య, గణేష్, శంకర్, జగదీశ్వర చారి, కనపర్తి దివాకర్, కిషన్ నాయక్, మహమూద్ అలీ, కదారి భోగేశ్వర్, రామకోటేశ్వరరావు తదితరులు హాజరైనారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేతకు ఘన నివాళి



కొడిమ్యాల, జన సైన్యం న్యూస్.

కొడిమ్యాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను బుధవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోగూరి నాగభూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకుంటూ నినాదాలు చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోగూరి నాగభూషణ్ రెడ్డి మాట్లాడుతూ, పేదలు, రైతులు, విద్యార్థులు, నిరుపేద కుటుంబాల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు. ప్రజా సంక్షేమానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు, సంక్షేమ పాలన భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, చిలివేరి నారాయణ గౌడ్, గుడి మల్లికార్జున్ రెడ్డి, గోగూరి మహిపాల్ రెడ్డి, కొండూరి రాజేష్, పర్లపల్లి ప్రసాద్, ముమ్మాడి స్వామి, సింగిరెడ్డి వినీత్ రెడ్డి, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, బొడ్డు గంగయ్య, నజీర్, యువజన కాంగ్రెస్ నాయకులు ముత్యం శంకర్, మేకల మల్లేశం, హనుమండ్ల అజయ్ రెడ్డి, అఖిల్, ప్రసాద్, సంతోష్, కత్తి నరేష్, పాపిరెడ్డి, పిడుగు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్లో ఘనంగా వృక్షారోపణ కార్యక్రమం



**జనసైన్యం సిటి**

కరీంనగర్‌లోని నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ (NSO) ఉపప్రాంత కార్యాలయం ఆధ్వర్యంలో తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పురుషుల డిగ్రీ కళాశాలలో గణితశాస్త్రం, గణాంకశాస్త్ర విభాగం సహకారంతో వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ (ISS) శ్రీ రాజేష్ కుమార్, సీనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్ శ్రీ గోవర్ధన శ్రీనివాసరావు, 6వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ మేకల వెంకటేష్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. అనూష, విభాగాధిపతి డాక్టర్ ఎం. ఉదయ్ శంకర్, అధ్యాపకులు, ఎన్ఎస్ఓ అధికారులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కళాశాల ఆవరణలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాష్ట్రంలో చిన్న వయసులో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా సాదుల పవన్.



**జనసైన్యం సిటి**

రాజకీయాల్లో రాణించాలంటే డబ్బు, పలుకుబడి, రాజకీయ వారసత్వం తప్పనిసరి, అన్న భావన రోజురోజుకు బలపడుతున్న, ఈ కాలంలో సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఓ యువ నాయకుడు , తన సేవా భావంతో ప్రజల మనసులను గెలుచుకొని రాష్ట్రంలోనే అతి చిన్న వయసు గల నంగునూరు మండలంలోని సిద్దన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) వైస్ చైర్మన్ గా నంగునూరు మండల కేంద్రానికి చెందిన సాదుల పవన్ కుమార్, నియమితులయ్యారు.

ప్రభుత్వ పాఠశాల నుంచే నాయకత్వ లక్షణాలు

సాదుల పవన్ కుమార్ నంగునూరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్. ఎస్. సి చదివిన పవన్ కుమార్ సోషలాజీ( సమాజ శాస్త్రం)ఎల్.ఎల్.బి పూర్తి చేశారు. పవన్ కుమార్, ఎన్.ఎస్.యూ.ఐ యూత్ కాంగ్రెస్ లో చురుగ్గా పనిచేశారు. పవన్ కుమార్ తండ్రి సాదుల ఆత్మరాములు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ న్యాయవాది, ఆయన సిద్దిపేట జిల్లా కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా విధులు నిర్వహిస్తున్నారు. తల్లి సాదుల రాణి, కాంగ్రెస్ పార్టీ నుంచి నంగునూర్ సర్పంచ్ గా ఎన్నికైన గ్రామ అభివృద్ధికి కృషి చేశారు. ప్రస్తుతం యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా పవన్ కుమార్ ఉన్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు, చదువుతోపాటు సమాజంపై బాధ్యత కూడా చెప్పారని గుర్తు చేసుకుంటారు. "చదువుతోనే పేదరికం దూరం చేస్తుందని నమ్ముతారు" విద్యార్థి దశ నుండే యువ నాయకుడిగా పేరు తెచ్చుకున్నటువంటి సాదుల పవన్ కుమార్.

చిన్నప్పటి నుంచే సేవా కార్యక్రమాలు

సాదుల పవన్ కుమార్ చిన్నప్పటి నుంచే సేవ గుణం కలిగిన యువ నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. ఎవరికైనా కష్టం వచ్చిందంటే సహాయం చేయడం ఆయనకు అలవాటు.

గ్రామ అభివృద్ధియే నా లక్ష్యం(ఏఎంసీ) వైస్ చెర్మన్ పవన్ కుమార్

నేటి యువతలో చాలామంది గ్రామాలు విడిచి పట్టణాలకు వెళ్లాలని భావిస్తారు. కానీ పవన్ కుమార్ మాత్రం తన గ్రామానికి సేవ చేయాలని అంకితభావంతో గ్రామ ప్రజల మధ్య ఉండి సేవ చేయాలని తపన కలిగిన యువ నాయకుడు. గ్రామ ప్రజలతో ఉండి వారి సుఖదుఃఖాల్లో భాగస్వామ్యం కావడం, తనకు నిజమైన ఆనందం ఉందని చెబుతున్నారు. గ్రామ అభివృద్ధి కోసం ఎంతటి వారినైన సంప్రదించి ప్రత్యేక నిధులు తీసుకొస్తానని, ముఖ్యంగా రైతులకు మరియు విద్య అభివృద్ధికై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు. డబ్బు లేకపోయినా రాజకీయ వారసత్వం లేకపోయినా ప్రజల కోసం నిజాయితీగా పని చేస్తే విజయం సాధించవచ్చు అని, సాదుల పవన్ కుమార్, 27 ఏళ్ల వయసులోనే అతి చిన్న వయసు గల నంగునూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గా పదవి పొంది. యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

సాదుల పవన్ కుమార్ మాటల్లో..

ఈ సందర్భంగా సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ.. రైతు కుటుంబానికి చెందిన తనకు చిన్న వయసులో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులకు చేరవేసేత అందుకు కృషి చేస్తానని చెప్పారు. పాటుపడతానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవికి తనను ఎంపిక చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ కు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా కవి అచల యోగి వరకవి సిద్ధప్ప



నేదునూరి కనకయ్య

(జూలై 9 వరకవి సిద్ధప్ప 123 వ జయంతి సందర్భంగా )

సాహిత్యానికి ఆధ్యాత్మికతకు పురిటి గడ్డ అయినా తెలంగాణ నేలపై నడయాడిన గొప్ప మనిషి వరకవి సిద్ధప్ప .సమాజంలోని మూఢత్వాన్ని కులవివక్షనుతన పద్యాల ద్వారా ఎండగట్టిన అచల తత్వవేత్త .లౌకిక జీవితంలో కుమ్మరవృత్తిని దైవంగా భావిస్తూనే అలౌకిక ఆధ్యాత్మిక శిఖరాలను అధిరోహించిన సిద్ధప్ప గారి జయంతి సందర్భంగా వారి సాహిత్యం పై వ్యాసం

**పేదరికంలో వికసించిన సాహితీ కుసుమం సిద్ధప్ప**

సిద్ధప్ప వరకవి సామాన్య కుమ్మర కుటుంబంలో 1903 జూలై9న సిద్దిపేట జిల్లా గుండారెడ్డి పల్లెల్లో లక్ష్మీ-పెద్ద రాజయ్య దంపతులకు జన్మించారు.

కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల ఆయన కేవలం ఏడవ తరగతి వరకే ఉర్దూ మీడియం లో చదువుకున్నారు. కాని ప్రకృతిని పరిశీలిస్తూ ప్రజా జీవితాన్ని ఆకలింపు చేసుకుంటూ స్వయంకృషితో తెలుగు సాహిత్యం జ్యోతిష్యం వాస్తు ఆయుర్వేదం యోగవిద్యలో అఖండ ప్రావీణ్యం సంపాదించారు.

**తెలంగాణ వేమనగా కీర్తి**

వరకవి సిద్ధప్ప తెలంగాణ వేమనగా కీర్తి పొందారు. భక్తకవి పోతులూరి వీరేంద్ర స్వామిని తండ్రిగా యోగివేమనను తాతగా భావిస్తూ వారి అడుగుజాడల్లో నడిచారు. సిద్ధప్ప వేమన వలెనే సమాజంలోని రుగ్మతలు ముక్కుసూటిగా సులభమైన శైలిలో విమర్శిస్తూ పద్యాలు రాశారు. అందుకే సాహిత్య చరిత్రకారులు ఆయనను తెలంగాణ వేమన అని పిలిచారు.

**బహుగ్రంధ కర్త వరకవి సిద్ధప్ప**

సిద్ధప్ప గారు కేవలం 17 ఏళ్ల ప్రయాణంలోనే రచనలు చేశారు. దాదాపు 40 పైగా గ్రంధాలు రచించారు .నిత్య జ్ఞానాలు స్తోత్రాలు కాలజ్ఞానాలు సుభాషితాలు ఆయన కలం

నుండి జాలువారినాయి .

అద్భుతమకుటం జ్ఞానబోదిని నాలుగు భాగాలుగా ఆయన రాసిన సిద్ధప్ప వరకవి విజ్ఞాన బోధిని అత్యంత ప్రజాధరణ పొందింది

.

'వినుడి మాయప్ప సిద్ధప్ప విహితుడప్ప కనుడి కరమొప్ప కవికుప్ప కనకమప్ప "అనే మకుటంతో సాగే ఆయన పద్యాలు గ్రామీణ ప్రాంతాల్లో భజన సంకీర్తనల్లో మారుమోగేవి వేదాంతాన్ని సామాన్యుని చెంతకు చేర్చిన మహాకవి సిద్ధప్ప

నిగూఢమైన వేదాంతాన్ని సామాన్య మానవునికి అర్థమయ్యేలా సామాజిక అంశాలతో ముడిపెట్టి చెప్పడం సిద్ధప్ప గారి ప్రత్యేకత.

**జాతీయ స్ఫూర్తి ప్రముఖుల ప్రశంసలు**

భక్తి మార్గంలో ఉంటూ సమాజ శ్రేయస్సు కోసం తపించారు. కాశి యాత్ర సందర్భంలో మహాత్మా గాంధి బోధనలకు ప్రభావితం



అయ్యారు .నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగావ్యతిరేకంగా స్వాతంత్ర సమరయోధుడిగా జాతీయభావాలను ప్రచారం చేశారు .

సురవరం ప్రతాపరెడ్డి గారిచే ప్రశంసలు

ప్రముఖ పరిశోధకులు సురవరం ప్రతాపరెడ్డి గారు తమ ప్రసిద్ధ గోల్కొండ కవులు సంచికలో సిద్ధప్పను పరిచయం చేస్తూ "బ్రహ్మంగారి వంటి గురువు సిద్ధప్ప వంటి శిష్యులు లేరు" అని ప్రశంసించారు.

దేశ ప్రధానుచే ప్రశంసలు అందుకున్న వరకవి సిద్ధప్ప

దేశ ప్రధానులుగా పనిచేసిన లాల్ బహదూర్ శాస్త్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేత ప్రశంసలు మరియు సన్మానాలు అందుకున్న ఘనత సిద్ధప్పది.

**బహుభాషా ప్రావీణ్యుడు**

తెలుగు,హిందీ,ఉర్దూ,పార్శీ,ఇంగ్లీష్, సంస్కృతం భాషల్లో ప్రావీణ్యం సంపాదించారు. "గొప్పవాడనుకాదు. కోవిదుడనుగాను. తప్పులున్నను దిద్దుడి తండ్రులారా అని వినయంగా చెప్పుకున్నారు. జ్ఞానబోధిని,అశోక సామ్రాజ్యం,గోవ్యాఘ్ర సంభాషణ మొదలగు 40గ్రంధాలు రాశారు నిజామ్ నిరంకుశాన్ని ఎదిరించిన ధీశాలి. ఉపాధ్యాయ ఉద్యోగాన్ని ఊడగొట్టిన బెదరలేదు, కులమత బేధాలు సాంఘిక

**మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా ఉద్యమించాడు**

మూఢనమ్మకాల కు వ్యతిరేకంగా తన రచనలతో ఉద్యమాలు చేశారు . తన రచనల ద్వారా పామరులను పండితులను చైతన్య పరిచారు. సాహిత్యం జ్యోతిష్యం వాస్తు ఆయుర్వేదం సేవలు చేస్తూ మానసిక రుగ్మతలకు కౌన్సెలింగ్ ఇచ్చేవాడు. సాహిత్యములో కులాలకు మతాలకు అతీతంగా మానవీయ విలువలకు పెద్ద పీట వేశారు . భారత స్వాతంత్ర సంగ్రామం లో పాల్గొన్న సమర యోధులు భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ద్వారా సన్మానం పొందిన గొప్ప సాహితీ వేత్త సిద్ధప్ప .అనేకరచనలు బోధనలు చేశారనీ సజ్జన సాంగత్యం ఉండాలని, గురువులను గౌరవించాలనీ,సంసారిక జీవితం విడువరాదనీ, ఉన్నంతలో దానం చేయాలని, నిజాయితీ కలిగి ఉండాలని తెలిపారు. నేటికీ సిద్ధప్ప బోధనలు తత్వం ప్రపంచానికి సమాజానికి మార్గదర్శకంగ నిలవడం గమనార్హం. ఈయన సాహిత్యంను ప్రభుత్వం గుర్తించి సిద్ధప్ప గారి సాహిత్య స్ఫూర్తిని సమాజ హితాన్ని గౌరవిస్తూ వారి జ్ఞానబోధ పద్యాలను 9వ తరగతి మరియు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం తెలుగు పాఠ్యపుస్తకాల్లో చేర్చింది. తద్వారా నేటి తరానికి ఆయన తాత్విక చింతనఅందుతుందిఇంటర్మీడియట్, విశ్వ విద్యాలయాల్లో పాఠ్యాంశాలుగా పెట్టడం అభినందనీయశీ సిద్ధప్ప గారి విగ్రహాలు జిల్లా మండల కేంద్రాలతో పాటు ట్యాంక్బాండ్ పై పెట్టాలి. అధికార భవనాలకు పేరు పెట్టాలి.

**సిద్ధప్ప సాహితీ అవార్డులు ప్రవేశపెట్టాలి**

సిద్ధప్ప పేరుతో అవార్డులు ఇవ్వాలని .సిద్ధప్ప వరకవి స్వస్థలం గుండారెడ్డి పల్లి లో సిద్ధప్ప వరకవి సాహితీ పరిశోధక కళాక్షేత్రం నెలకొల్పి సిద్ధప్ప బోధనలు సాహిత్యం తత్వం నేటి తరానికి అందించాలి .సిద్ధప్ప ఆశయాల సాధనకు కృషి చేయడమే నిజమైన సామాజిక నివాళి.

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త






బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును బుకింగ్ చేసుకోవాల్సిన

**ఫోన్ నెంబర్**

**9246966660**

## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి

రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

**ఆట వేళలు**

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం

## విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలి.



**జనసైన్యం సిటి**

తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలను బ్యాన్ చేయాలనే డిమాండ్ తో ఈ నెల 10వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థల బంద్ కు "నవతరం స్టూడెంట్ ఫెడరేషన్(ఎన్ఎస్ఎఫ్) పిలుపునిచ్చిందని మంచిర్యాల జిల్లా కన్వీనర్ జాబు ఆశిష్ కుమార్ అన్నారు, బుధవారం రోజున మంచిర్యాల పట్టణ కేంద్రంలో దానికి సంబంధించిన పోస్టర్లను విద్యార్థులు,నాయకుల సమక్షంలో విడుదల చేశారు, అనంతరం ఆశిష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేట్ సంస్థలు అయిన ఎస్ఆర్, శ్రీ చైతన్య, నారాయణ, అల్ఫోర్స్ దోపిడీ రోజు రోజుకు పెరిగిపోతోందని తల్లిదండ్రుల రక్తాన్ని ఫీజుల రూపంలో కార్పొరేట్ యాజమాన్యాలు తాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్పొరేట్ వ్యవస్థ వాళ్ల ఎప్పటికైనా విద్యారంగానికి ముప్పే అని ఆయన అన్నారు, వెంటనే తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలను బ్యాన్ చేసి విద్యాహక్కు,ఫీజు నియంత్రణ చట్టాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో రానున్న రోజుల్లో అన్ని విద్యార్థి సంఘాలతో కలిసి ఐక్యకార్యాచరణ తో ముందుకు వెళ్లి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు, అంతేకాకుండా ఈ 10వ తేదీన నిర్వహించే బంద్ లో అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ బడ్జెట్ పాఠశాలలు అందరూ సంపూర్ణంగా పాల్గొనాలని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అందరూ కూడా మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్,అదిత్య, విఙ్ఞేష్,మణి తేజ్,జామీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ పోలీసు అభ్యర్థుల నిరసన




**జనసైన్యం సిటి**

స్థానిక కరీంనగర్ జిల్లా లోని గ్రంథాలయం ముందు పోలీసు జాబ్ కోసం సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత మరియు సామాజిక కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఇటీవల విడుదల కానున్న పోలీసు రిక్రూట్మెంట్ జాబ్స్ 5,000 నుండి 20,000 లకు పెంచుతూ మరియు వయో పరిమితి కానిస్టేబుల్ 36 ఎస్ ఐ 38 కి పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమం లో కరీంనగర్ భారతీయుడు కోట శ్యామ్ కుమార్ ,బెల్లపు కరుణాకర్, శ్రీకాంత్, బాలు , సాయి తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన యూనివర్సిటీని పైలట్ ప్రాజెక్టుగా తీసుకోవాలి



**జనసైన్యం సిటి**

శాతవాహన యూనివర్సిటీని పైలట్ ప్రాజెక్ట్ గా తీసుకొని సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ శాతవాహన యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ వ్యవస్థాపకులు చెన్నమల్ల చైతన్య మరియు విద్యార్థి నాయకులు తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ కే.కేశవరావ్ కు వినతిపత్రం సమర్పించారు. హైదరాబాదులోని సచివాలయం ఎదురుగా తెలంగాణ అమరవీరుల స్మారక భవనంలో జరిగిన యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమకారుల సమావేశంలో వారు పాల్గొన్నారు.తెలంగాణ ఉద్యమానికి కరీంనగర్ వేదిక అయిందని అన్నారు. ఉద్యమకారులు గుర్తింపు, సంక్షేమ పథకాల అమలుకు శాతవాహన యూనివర్సిటీకి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ఉద్యోగ నియామకాలు, ఇళ్ల స్థలాల కేటాయింపు, అమరవీరుల కుటుంబాలకు లబ్ది వంటి అంశాలపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన అనంతరం అకాల మరణం చెందిన వారి కుటుంబాల సైతం గుర్తించాలని కోరారు.అలాగే జులై రెండవ తేదీన హైదరాబాదులోని బోడుప్పల్ భగయత్ భూములను ఉద్యమకారులకు 250 గజాల స్థలాలను కేటాయించాలని కార్యక్రమం చేస్తే తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత శ్రీమతి కల్వకుంట్ల కవితక్కను అరెస్టు చేయడాన్ని ఖండించారు. అలాగే శాతవాహన యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమకారులకు కరీంనగర్ పట్టణంలోని 250 గజాల స్థలాన్ని లేఅవుట్ రూపంలో ఇవ్వాలని కోరారు.రాబోయే రోజులలో సరైన గుర్తింపు రాకపోతే కవితక్క నాయకత్వంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.వినతి పత్రం సమర్పించిన వారిలో శాతవాహన యూనివర్సిటీ జేఏసి నాయకులులిజీడి రమేష్,వడ్లూరి భాస్కర్, మాడుగుల హిమసాగర్, జనార్ధన్ ,అనిల్ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వై.ఎస్.ఆర్ స్ఫూర్తితో రాష్ట్రంలో సంక్షేమ పరిపాలన కొనసాగుతోంది




**జనసైన్యం సిటి**

మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి సందర్భంగా నేడు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం గారు హాజరై, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య తదితరులతో కలిసి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించినారు.

ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారు మాట్లాడుతూ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి గారు అతి చిన్న వయసులో శాసనసభకు ఎన్నికై మంత్రిగా ప్రదేశ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఈ రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుడిగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎన్నో సేవలు చేసినారు, 2003లో రాష్ట్రవ్యాప్తంగా సుదీర్ఘమైన పాదయాత్ర చేపట్టి 2004లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దోహద పడిన వ్యక్తి .. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ దేశంలోనే సంక్షేమం అనే పదానికి పూర్తి చిరునామాగా నిలిచారు, వారి హయాంలో పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఫీజు రియంబర్స్మెంట్, మరి ముఖ్యంగా రైతాంగానికి ఉపయోగపడే విధంగా జలయజ్ఞం ద్వారా అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్మించడం జరిగింది ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు వరద కాలువల నిర్మాణం చేపట్టి రాష్ట్ర రైతాంగానికి అండగా నిలిచిన గొప్ప నాయకుడు రాజశేఖర్ రెడ్డి గారు. వారి హయాంలోనే కరీంనగర్ జిల్లాలో శాతవాహన యూనివర్సిటీ చొప్పదండి నియోజకవర్గం లో జేఎన్టీయూ లాంటి ఎన్నో విద్యాసంస్థలు నెలకొల్పడం ద్వారా ప్రజల మనసులో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడిగా నేటికీ కీర్తించబడుతున్నారు, వారు ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రానికి ఇంకా ఎన్నో సేవలు అందించవలసి ఉండేది కానీ దురదృష్టవశాత్తు హెలికాప్టర్ ప్రమాదంలో మరణించి రాష్ట్ర ప్రజలను ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులను శోకసముద్రంలో ముంచినారు, తెలంగాణ రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పరిపాలన కొనసాగిస్తున్నారు, రాజశేఖర్ రెడ్డి చూపిన పోరాటపటిమను ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అందిపుచ్చుకోవాలని కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీకి, ప్రజలకు వారు చేసిన సేవలను స్మరించుకుంటున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి,ఎండి తాజ్, మడుపు మోహన్, కర్ర సత్య ప్రసన్న, బానోతు శ్రావన్ నాయక్, వెన్న రాజమల్లయ్య, సిరాజ్ హుస్సేన్, సురేందర్ రెడ్డి ముదుగంటి,గంట శ్రీనివాస కళ్యాణి, కాంతాల జగన్ రెడ్డి,చర్ల పద్మ, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,వంగల విద్యాసాగర్, దిండిగాల మధు,మాదాసు శ్రీనివాస్, కుంభాల రాజు కుమార్,కల్వల రామ్ చందర్,షబానా మహమ్మద్, పోరండ్ల రమేష్,గడప శ్రీనివాస్, మంద మహేష్, శిల్ప, స్వప్నశ్రీ, అందే శంకర్, తోట అంజయ్య, భారీ, మూల కృష్ణారెడ్డి, నూనె గోపాల్ రెడ్డి, మాలోతు మహాలక్ష్మి, హైమద్, మహమ్మద్ చాంద్, గన్ను మహేందర్ రెడ్డి, హనీఫ్, జొన్నల రమేష్, ముక్క భాస్కర్, సత్తినేని శ్రీకాంత్, విక్టర్, శారద, కట్టెకోల ప్రభాకర్, జ్యోతి రెడ్డి, కాంపల్లి కీర్తి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు టీసీఎస్‌లో ఉద్యోగాలకి 11 మంది ఎంపిక



**జనసైన్యం సిటి**

ప్రతిష్టాత్మక టీసీఎస్ (TCS)-2026 నియామకాల్లో ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ & పీజీ కళాశాల, కరీంనగర్ కు చెందిన 11 మంది విద్యార్థినులు ఉద్యోగాలకు ఎంపికై మరోసారి కళాశాల ప్రతిష్టను చాటారు. ఎంపికైన విద్యార్థినుల ఫలితాలను నిన్న ఈ-మెయిల్ ద్వారా విడుదల చేశారు.ఈ నియామక ప్రక్రియను తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (TASK) ఆధ్వర్యంలో 2026 ఫిబ్రవరి నెలలో నిర్వహించగా, తుది ఇంటర్వ్యూలు జూన్ 19న హైదరాబాద్‌లో నిర్వహించారు. కఠినమైన ఎంపిక ప్రక్రియలో ఆల్ఫోర్స్ విద్యార్థినులు ప్రతిభ కనబరిచి టీసీఎస్‌లో ఉద్యోగ అవకాశాలను దక్కించుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ శ్రీ వి. రవీందర్ రెడ్డి ఎంపికైన విద్యార్థినులను అభినందించి సన్మానించారు. అలాగే వారి తల్లిదండ్రులు, అధ్యాపక బృందం, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ విభాగం చేసిన కృషిని ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందించడం వల్లే ఇలాంటి విజయాలు సాధ్యమవుతున్నాయి. విద్యార్థినుల కృషి, తల్లిదండ్రుల సహకారం, అధ్యాపకుల అంకితభావం కలిసి ఈ విజయాన్ని అందించాయి. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థినులు దేశంలోని ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు సాధించేలా ఆల్ఫోర్స్ నిరంతరం కృషి చేస్తుంది" అని తెలిపారు.ఈ అభినందన కార్యక్రమానికి సాంఖ ప్రాంతీయ సమన్వయకర్త శ్రీ గంగాప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ఎంపికైన విద్యార్థినులను అభినందించారు. ఉపాధి అవకాశాల కల్పనలో ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ & పీజీ కళాశాల విశేష కృషి చేస్తోందని ఆయన ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ , అధ్యాపక బృందం, ఎంపికైన విద్యార్థినులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా వేముల రమ్య



**జనసైన్యం సిటి**

తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలిగా జమ్మికుంట మండల కేంద్రానికి చెందిన వేముల రమ్యను రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ నియమించారు. హైద్రాబాద్ లో జరిగిన రాష్ట్ర కమిటీ సర్వసభ్య సమావేశం లో రమ్య కు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ మాట్లాడుతూ, చేనేత కార్మికుల సంక్షేమం కోసం వేముల రమ్య సమర్థవంతంగా పనిచేస్తారనే విశ్వాసంతో ఆమెకు రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.నూతనంగా ఎన్నికైన వేముల రమ్య మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్, రాష్ట్ర కోశాధికారి జెల్ల రఘు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలిగేటి శ్రీనివాస్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమం, మహిళా చేనేత కార్మికుల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో కృషి చేస్తానని చెప్పారు. సంస్థ బలోపేతంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మహిళా విభాగాన్ని మరింత విస్తరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# పాఠశాలలు మూసేస్తే విద్యా పేదవారికి అందని ద్రాక్ష గా మారుతుంది



పోరెడ్డి దామోదర్ రెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ సంక్షోభంలో పడిందనడానికి ప్రభుత్వం ఇటీవల విద్యారంగంలో మార్పులు తీసుకురావడానికి చేపడుతున్న నిర్ణయాలే నిదర్శనం.

1,441 పాఠశాలలను మూసివేసి 2026 -- 27 యూడైస్ లెక్కల నుంచి తొలగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శోచనీయం.

. మరో 640 పాఠశాలల్లో కేవలం ఉపాధ్యాయులు మాత్రమే ఉండి, ఒక్క విద్యార్థి కూడా లేకపోవడంతో అందులో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వేరే పాఠశాలలకు డిప్యుటేషన్‌పై పంపించి వాటిని కూడా త్వరలో మూసివేయాలని ఆలోచన చేయడం దురదృష్టకరం .దీన్నిబట్టి ప్రభుత్వ విద్య పట్ల పాలక వర్గాలకు ఉన్న శ్రద్ధ ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో 26 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. 2024-25 విద్యా సంవత్సరంలో 2,081 జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలలు ఉన్నట్టు తేలగా, ప్రస్తుతానికి 1,441 స్కూళ్లను మూసివేయడంతో పాటు, మిగిలిన 640 పాఠశాలలను మూసివేస్తే ప్రభుత్వ పాఠశాలల సంఖ్య 24 వేల లోపే పరిమితం కానుంది. గ్రామాలలో పాఠశాలలు మూతపడటం వల్ల పేద, దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల పిల్లలు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉంది. ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం కంటే వాటిని పునరుద్ధరించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలి.

తెలంగాణ సర్కార్ ఏడాదిన్నర క్రితం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి ఆధ్వర్యంలో తెలంగాణ విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ తన అధ్యయనంలో రాష్ట్రంలో విద్యా వెనుకబాటును స్పష్టంగా గుర్తిస్తూ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. అదే సమయంలో ప్రస్తుతం విద్యారంగం ఎదుర్కొంటున్న సవాళ్లను, సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి విద్యారంగం వెనుకబాటు నుంచి బాగు చేయడానికి పలు సిఫార్సులు కూడా చేసింది. కేంద్రంలో ఎన్డీయే సర్కార్ రూపొందించిన నూతన విద్యా విధానం-(ఎన్ఈపి 2020)లోని అశాస్త్రీయ విధానాలను తిరస్కరించాలని, ఉచిత నిర్బంధ విద్య బోధనను 18 ఏళ్ల వరకు పెంచాలనే సిఫార్సులు వీటిలో అత్యంత అవసరమైనవి. కానీ, ఎఈపికి అనుగుణంగానే సర్కార్ నడుస్తున్నది. రాష్ట్రంలో నేడు అమలవుతున్న విద్యావిధానం విషయంలో కఠోర వాస్తవాలను ఈ నివేదిక అందజేసింది. బడి బయట ఉన్న పిల్లల నుండి అసలు బడి అంటే ఏంటో తెలియని వారి సంఖ్యను కూడా వాస్తవాల రూపంలో వెలుగులో తెచ్చింది. ఈ వాస్తవాలే ఇప్పటి ప్రభుత్వానికి కంటగింపుగా మారాయి. వంద మంది విద్యార్థులలో 26 మంది మాత్రమే ప్రభుత్వ బడులలో చేరుతున్నారని సగానికి ఎక్కువ మంది ప్రైవేట్ పాఠశాలల్లో చేరుతున్నారని, ప్రభుత్వ రంగంలో 36 శాతం ఏకోపాధ్యాయ బడులు కాగా, 86శాతం బడులలో అన్ని తరగతుల విద్యార్థులను ఒకే గదిలో కూర్చోబెట్టి విద్యా బోధన చేస్తున్నారని పేర్కొంది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేరని, కనీస సౌకర్యాలు లేవని కూడా తేల్చింది. నాణ్యమైన విద్యాబోధనలో మన స్థానం 26 అని, మూడవ తరగతి విద్యార్థులకు వారి కింది తరగతి పుస్తకం కూడా చదవలేని వెనుకబాటు తనం ఉందని, ఇంకా ఉన్నత విద్యా సంస్థలకు 77 శాతం కళాశాలలకు న్యాక్ గుర్తింపు లేకపోవడం, యూనివర్సిటీల్లో 80 శాతం ఖాళీలతో భ్రష్టు పట్టించిన విషయాన్ని కుండ బద్దలు కొట్టి తెలియజెప్పింది.




ప్రీ ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు నాణ్యమైన విద్య కోసం సమగ్ర రోడ్ మ్యాప్ రూపొందించాలన్న తెలంగాణ విద్యా కమిషన్ లక్ష్యం విస్తృత ఆశయాన్ని ప్రతిబింబించింది. దీనితో కొత్త ఆశలు రెక్కలు తొడిగాయి, విద్యా కమిషన్ చాలా శ్రమకోర్చి పూర్వ ప్రాథమిక స్థాయి నుంచి ప్లస్ టు స్థాయి వరకు శ్రేష్టమైన విద్యకోసం తీసుకురావాల్సిన మార్పులను సూచించింది. ఫీజుల నియంత్రణ, ఐదేండ్ల ప్రణాళికను కచ్చితమైన బడ్జెట్ అంచనాలతో నివేదికను రూపొందించింది. కానీ ప్రభుత్వం ఆ నివేదికతో సంబంధం లేకుండానే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రారంభించింది. విద్యా కమిషన్ ఇంకా ఉన్నత విద్య, ఒకేషనల్, టెక్నికల్ విద్యకు సంబంధించిన అంశాలపై చర్చలు, నివేదికలు పూర్తి చేయలేదు. అన్ని విషయాలతో సమగ్ర నివేదిక కూడా తయారుకాలేదు. ఈ లోపే ప్రభుత్వం గత నెలలో తెలంగాణ విద్యా విధానం(టిఈపి) రూపొందించడానికి ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ని రూపొందించింది. ఈ ప్రక్రియను అంతా పరిశీలిస్తే విద్యా కమిషన్‌లో నిర్మాణ సంబంధ లోపాలు, విద్యా విధాన రూపకల్పన ప్రక్రియకు సంబంధించిన లోపాలు స్పష్టం. దీంతో ఈ సంస్కరణల లక్ష్యం నెరవేరుతుందా? అనే అనుమానం కూడా కలుగుతుంది. నేటికీ రాష్ట్ర ప్రభుత్వం ఈ నివేదిక అమలుపై స్పష్టత ఇవ్వకపోగా కొత్తగా రిక్రూట్మెంట్ అయ్యే ఉపాధ్యాయుల వేతనాల విషయంలో మురళి కమిషన్ సిఫార్సులను పక్కనపెట్టి, ఉపాధ్యాయుల పదోన్నతుల అంశం ముందుకు తెచ్చి మెజార్టీ ప్రజలకు ఉపయోగకరమైన సిఫార్సులు అమలు చేయకుండా తొక్కి పెట్టిందనేది వాస్తవం.

నిజానికి దేశంలోని అన్ని రంగాలలో ప్రయివేటీకరణ వేళ్లూనుకున్న నేపథ్యంలో విద్యా కమిషన్ తనకున్న పరిమితులతో ఆచరణలో సాధ్యాసాధ్యాలు పరిశీలించి నివేదికను విడుదల చేసింది. అందుకే ప్రయివేటు విద్యా వ్యవస్థను ఒకేసారి రద్దు చేయాలనే డిమాండ్ నుంచి పక్కకు జరిగి ప్రభుత్వరంగ విద్యలో నాణ్యత పెంచి బాగు చేయడమే లక్ష్యంగా తన నివేదికను ఇచ్చింది. ఇకపోతే తెలంగాణలో పాఠశాల విద్య అంటే ప్రయివేటు విద్య మాత్రమే అనే భావన నెలకొని ఉంది. అందులోనూ ముఖ్యంగా తల్లిదండ్రులకు టక్కున గుర్తొచ్చేది నర్సరీ, ఎల్.కె.జి, యుకెజి బోధన, ఇంగ్లీష్ మీడియం బోధన చేసే ప్రయివేటు పాఠశాలలే. ఈ రకమైన ప్రైవేట్ బోధన మాత్రమే నిజమైన, నాణ్యమైన చదువుగా తల్లిదండ్రులు భావిస్తున్నారు. ఇలాంటి సందర్భంలో మురళి కమిషన్ ప్రభుత్వ రంగంలో కూడా నర్సరీ, ఎల్.కె.జి, యుకెజి లను బోధించే పూర్వ ప్రాథమిక విద్యను తీసుకు రావాల నడం, నర్సరీ నుండి పి.జి వరకు ఇంగ్లీష్ మీడియంలోనే విద్య బోధన జరపాలనడం మంచి అంశాలు. అలాగే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు, సౌకర్యాలు కలిగినట్టి తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేసే అన్ని ప్రాంతాల్లో విస్తరించి ప్రభుత్వ విద్యలో నాణ్యత పెంచాలి అని చెప్పడం, ప్రతి తరగతికి ఒక గది నిర్మాణం చేయాలనడం ఇందులో ముఖ్యమైనవి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన, నిత్యం మానిటరింగ్ కోసం జిల్లా స్థాయి పర్యవేక్షణ బోర్డు ఏర్పాటు చేయాలనడం పేద, మధ్యతరగతి విద్యార్థులకు చాలా ఉపయోగకరమైనవి.

పాఠశాల విద్యలో మరో సిఫార్సు ఆయా సొసైటీలుగా కొనసాగుతున్న గురుకుల విద్య సంస్థలను ఒకటిగా కలపడం. కుల వ్యవస్థను సుస్థిరం చేస్తున్న ఆయా కులాల గురుకులాలను కలిపి ఇంటిగ్రేటెడ్ గురుకులాలు ఏర్పాటు చేయాలనే డిమాండ్ పౌరసమాజం నుంచి వచ్చినదే. ఇక ఇంటర్ విద్యలో చేసిన సిఫార్సులను పరిశీలిస్తే మెజారిటీ సిఫార్సులు ప్రయివేటు కళాశాలల, కోచింగ్ సెంటర్ల దోపిడీని అరికట్టడానికి వచ్చినవే. కానీ, ఫీజుల నియంత్రణ చట్టం రూపొందించాలనే కమిషన్ సిఫార్సులు ఈ విద్యా సంవత్సరం అమలు చేస్తామని నేటికీ చట్టం రూపొందించకుండా మళ్లీ ఈ అంశంపై మరో మంత్రుల కమిటీ వేసింది సర్కార్. ఇది ప్రయివేటు విద్యా దోపిడీని కొనసాగించడమే అవుతుంది. ఇక ఉన్నత విద్యలో లోపాభూయిష్టమైన విధానాలను,



పాలకుల నిర్లక్ష్యాన్ని కండ్లకు కట్టినట్టు చూపుతున్న ఈ నివేదిక విద్యార్థులకు భారంగా మారిన సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు రద్దు చేసి, విద్యార్థి సంఘాలు ఎన్నికలు జరిపి, ప్రొఫెసర్ల నియా మకాలు జరపాలి అని చెప్పడం, ఎయిడెడ్ కళాశాలలను ప్రభుత్వ కళాశాలలుగా మార్చడం, ఐటీఐలను అఫ్ గ్రేడ్ చేయడం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అనుబంధంగా హాస్టళ్ల ఏర్పాటు చేయాలని చెప్పడం వంటి సిఫార్సులు విద్యార్థులకు ఉపయోగకరమైనవే.

ఈ నివేదిక అమలైతే గ్రామీణ ప్రాంతాల పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే అవకాశం ఉంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం నివేదికను ప్రజల మధ్య చర్చకు ఉంచి ఉపయోగకరమైన సిఫార్సులు అమలు చేయాలని అడగడంతో పాటు సమాన శాస్త్రీయ విద్య సాధన దీర్ఘకాలికంగా ప్రజలు, విద్యార్థులు ఉద్యమించాలి. అందులో భాగంగా తక్షణమే మురళి కమిషన్ చెప్పినట్లు విద్యారంగానికి 18శాతం నిధులను మంజూరు చేయాలి. ఈ నిధులు ప్రతీ ఏడాది పెంచుతూ వార్షిక బడ్జెట్‌లో 30శాతానికి పెంచాలి. పాఠశాలలను మూసివేయడం సమస్యకు ముగింపు కాదు. వాటికి పూర్వ వైభవం తీసుకురావడమే ఈ సమస్యకు పరిష్కారం.



నరేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బండారి శేఖర్

## భూ సేకరణ పనులు వేగవంతం చేయాలి




**జనసైన్యం సిటి**

జిల్లాలో వివిధ సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆర్ అండ్ ఆర్ (రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్) భూ సేకరణ కమిషనర్ కే. శివకుమార్ నాయుడు అధికారులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో చేపట్టిన వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ పనుల పురోగతిపై రెవెన్యూ, ఇరిగేషన్, భూ సేకరణ విభాగం, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డితో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. సమీక్షలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, మిడ్ మానేరు, గౌరవెల్లి రిజర్వాయర్ కాలువలు, కాకతీయ కాలువ, కాళేశ్వరం ప్రాజెక్టు, కొత్తపల్లి--మనోహరాబాద్ రైల్వే లైన్, మానేరు రివర్‌ఫ్రంట్ తదితర ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ పనుల పురోగతిపై కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎంత మేర భూ సేకరణ పూర్తయింది.. ఎంత పెండింగ్‌లో ఉంది.. వివిధ అంశాలపై అధికారులతో సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్‌తో పాటు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. అవార్డుల జారీ, పరిహారం చెల్లింపులు, పునరావాసం (ఆర్ అండ్ ఆర్) వంటి అంశాలను ఎలాంటి ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. భూములు, ఇళ్లు కోల్పోతున్న నిర్వాసిత రైతులు, ప్రజలకు నిబంధనల ప్రకారం తక్షణమే పరిహారం అందించడంతో పాటు పునరావాస చర్యలను వేగవంతం చేయాలని తెలిపారు. భూ సేకరణలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడా జాప్యం జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరగా పరిష్కరించి భూ సేకరణ పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ పనులను వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. ఎలాంటి జాప్యం జరగకుండా పకడ్బందీ కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించి, సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, డీఆర్‌ఓ, భూ సేకరణ విభాగం ఇన్‌చార్జి ఎస్.డి.సి. స్వామి, ఆర్డీవోలు షర్మిల, జలకుమారి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కిషన్ రావు, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సన్‌షైన్ ఆసుపత్రిని తక్షణమే సీజ్ చేయాలి. ?



కరీంనగర్ నగరంలోని సన్‌షైన్ హాస్పిటల్స్ యాజమాన్యం సాగిస్తున్న చట్టవిరుద్ధమైన చర్యలు, నార్కోటిక్ డ్రగ్స్ దుర్వినియోగంపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ తీవ్రస్థాయిలో డిమాండ్ చేశారు. కరీంనగర్ నగరంలోని ఒక ప్రైవేట్ హోటల్‌లో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కరీంనగర్ జిల్లా ఔషధ నియంత్రణ శాఖ (ఐజూా) గతంలో సమర్పించిన నివేదిక తేదీ: 28/04/2026) ప్రకారం.. సన్‌షైన్ హాస్పిటల్స్‌లో నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (చీఐూా) మందుల అక్రమ వినియోగం, తీవ్ర దుర్వినియోగం జరిగిందని స్పష్టమైన ఆధారాలతో జిల్లా ఐవీడఎూ గారికి నివేదిక ఇవ్వడం జరిగిందని బండారి శేఖర్ తెలిపారు.

ఇంతటి తీవ్రమైన నేరం రుజువైనప్పటికీ, ఇప్పటి వరకు ఆసుపత్రి యాజమాన్యంపై గానీ, సదరు వైద్యులపై గానీ ఎలాంటి క్రిమినల్ కేసులు నమోదు కాకపోవడం శోచనీయమన్నారు. కొందరు ప్రభుత్వ అధికారులు సన్‌షైన్ హాస్పిటల్స్ యాజమాన్యానికి చట్టవిరుద్ధంగా సహకరిస్తున్నారని, దీనివల్ల ప్రజల ఆరోగ్యానికి, భద్రతకు తీవ్ర భంగం కలుగుతోందని ఆయన ఆరోపించారు.నిబంధనల ఉల్లంఘన – అధికారుల నిర్లక్ష్యం సన్‌షైన్ ఆసుపత్రి నిర్వహణ 'డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం 1940', 'డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ నియమావళి 1945' మరియు 'చీఐూా చట్టం 1985' నిబంధనలకు పూర్తిగా విరుద్ధంగా సాగుతోందని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ నివేదికలే చెబుతున్నాయని శేఖర్ పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వైద్యుల ప్రాక్టీస్ లైసెన్స్‌ను శాశ్వతంగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ (టావీజ) కి అధికారికంగా ఫిర్యాదు సమర్పించనున్నట్లు వెల్లడించారు.

మరోవైపు, సన్‌షైన్ హాస్పిటల్స్ యాజమాన్యానికి ఫైర్ అనుమతులు (చీూజ) లేవని, ఎలాంటి ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు లేవని ఫైర్ అధికారుల పునఃసమీక్షా నివేదికలో తేలిందన్నారు. ఇంతటి తీవ్రమైన లోపాలు ఉన్న ఆసుపత్రికి కేవలం లక్ష రూపాయల జరిమానా విధించి వదిలేయడం తీవ్రమైన అన్యాయమన్నారు. భవిష్యత్తులో ఏదైనా ప్రమాదం జరిగి అమాయక రోగుల ప్రాణాలు పోయాక స్పందించడం కంటే, ముందే తగిన కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరమని ఆయన హెచ్చరించారు.

ముఖ్యమైన డిమాండ్లు:

ఆసుపత్రి సీజ్ మరియు గుర్తింపు రద్దు: 'క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్' కింద నిబంధనలను బేఖాతరు చేస్తూ నడుస్తున్న సన్‌షైన్ హాస్పిటల్స్‌ను తక్షణమే సీజ్ చేసి, దాని రిజిస్ట్రేషన్ మరియు హాస్పిటల్ ఫార్మసీ లైసెన్స్‌ను శాశ్వతంగా రద్దు చేయాలి.

క్రిమినల్ కేసుల నమోదు: చీఐూా చట్టం, 1985 మరియు డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం, 1940 నిబంధనలను ఉల్లంఘించిన హాస్పిటల్ యాజమాన్యంపై, బాధ్యులైన డాక్టర్లపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.

కోర్టులో ప్రాసిక్యూషన్: కరీంనగర్ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ తక్షణమే కోర్టులో 'డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం, 1940' ప్రకారం చట్టపరమైన ప్రాసిక్యూషన్ చర్యలు చేపట్టేలా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయాలి.

అవినీతి అధికారులపై చర్యలు: ఆసుపత్రి యాజమాన్యంతో కుమ్మక్కై తప్పుడు నివేదికలు సమర్పించి, ప్రజా ప్రాణాలతో చెలగాటమాడిన అప్పటి ఐవీడఎూ మరియు ఫైర్ అధికారులపై శాఖాపరమైన మరియు క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించకుంటే ప్రజా రక్షణ కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బండారి శేఖర్ హెచ్చరించారు.

అన్ని రకాల ఆధారాలతో గౌరవనీయులైన కరీంనగర్ జిల్లా కలెక్టర్ గారికి, డైరెక్టర్ జనరల్, ఔషధ నియంత్రణ పరిపాలన విభాగం (ఐజూా) గారికి , డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ, హైదరాబాద్,గారికి, ప్రెసిడెంట్/రిజిస్ట్రార్, తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ (టావీజ), హైదరాబాద్ గార్లకు పిర్యాదు చేస్తామని తెలిపారు. మీడియా సమావేశంలో 27 డివిజన్ కార్పొరేటర్ బోట్ల శ్యామల తంగేళ్ల కిరణ్ కుమార్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామెర బద్రి నేత , రావుల ఆదిత్య నాయకులు ప్రవీణ్ తో కలసి బండారి శేఖర్ మీడియా సమావేశం నిర్వహించారు.



## వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజల మధ్య నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెన్నం రజిత రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు





ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ ఊటుకూరు నరేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నగరంలోని మార్కెట్ రోడ్డులోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెన్నం రజిత రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుల చేత ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించి నరేందర్ రెడ్డి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు.ఈ సందర్భంగా వెన్నం రజిత రెడ్డి మాట్లాడుతూ విద్యా, సామాజిక సేవా రంగాల్లో నరేందర్ రెడ్డి అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో, సామాజిక సేవా కార్యక్రమాలను ప్రోత్సహించడంలో ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రసాదాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు నరేందర్ రెడ్డి దీర్ఘాయుష్షుతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు















# ఘనంగా నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు










కరీంనగర్ కోతిరాంపూర్ లో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ మొగిలి శేఖర్ రాష్ట్ర కార్యదర్శి నడిగడ్డ కుమార స్వామి ఉండాడి వెంకటేష్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బిజిలి సమ్ములు ఉండాడి సాగర్ గారి ఆధ్వర్యంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ ఎరుకల ప్రజా సమితి సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ మొగిలి శేఖర్ మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించి ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో తీర్చి దిద్దిన గొప్ప వ్యక్తి నరేందర్ రెడ్డి సార్ వారు ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడూ ఉండాలని తెలంగాణ ఎరుకల ప్రజా సమితి పక్షాన కోరుతున్నాము ఈ కార్యక్రమం లో తెలంగాణ ఎరుకల మహిళా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుతాడి కోమల కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు రెవెల్లి శారద తెలంగాణ ఎరుకల ప్రజా సమితి సోషల్ మీడియా కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ బిజిలి శ్రీను కరీంనగర్ జిల్లా నాయకులు అంగిడి రవి అంగిడి రాజు కెమసారం స్వామి రెవెల్లి సతీష్ అంగిడి రాకేష్ ఉండాడి నవీన్ తదితరులు పాల్గొన్నారు







# ఘనంగా నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు









## చొప్పదండి నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతాం



**జనసైన్యం సిటి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండల కేంద్రానికి చెందిన చిరుత మంగ రమేష్ తన అనుచరులతో కలిసి బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, గంగాధర ప్రజా కార్యాలయంలో కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపునిస్తామని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రానికి మూడు రోల్ మోడల్ గా తీర్చిదిద్దామని పేర్కొన్నారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంత్రి మహేందర్,సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, తోట కరుణాకర్ ,సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు ముద్దం నగేష్,సర్పంచ్ రేండ్ల శ్రీనివాస్,వేముల భాస్కర్,పడాల రాజన్న,మాజీ జెడ్పిటిసి గునుకొండ బాబు,కాంగ్రెస్ నాయకులు సాగి అజయ్ రావు, వేముల అంజి,కర్ర బాపురెడ్డి,కంకణాల రాజగోపాల్ రెడ్డి, బుర్గు గంగన్న శంకరయ్య, చిదం శ్రీధర్,గంగినేని నవీన్,గడ్డం జానీ దాతు అంజి,తాళ్ల శ్రీనివాస్,జారతి సత్తయ్య , దూలం అంజయ్య,ఐలయ్య,సంపత్,కార్యకర్తలు ,ప్రజలు పాల్గొన్నారు.

## వై.ఎస్. రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు




**జనసైన్యం సిటి**

కోహెడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ దివంగత ముఖ్యమంత్రి, ప్రజానాయకుడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 77వ జయంతి సందర్భంగా కోహెడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శెట్టి సుధాకర్ పార్టీ నాయకులతో కలిసి వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్సార్ ప్రజల సంక్షేమాన్ని జీవిత లక్ష్యంగా తీసుకుని రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ప్రజాసేవకు ఆయన చూపిన అంకితభావం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు అనంతరం ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, అభిమానులు , తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధుల విడుదల సందర్భంగా కరీంనగర్‌లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**జనసైన్యం సిటి**



ప్రజా పాలన ప్రభుత్వంలో రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశారని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ గారు అన్నారు.తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం “రైతు భరోసా” నిధులను విడుదల చేసిన సందర్భంగా కరీంనగర్ నియోజకవర్గం, కొత్తపల్లి మండలం, బావాపేట్ గ్రామంలో కొత్తపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి గౌడ్ గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , PCC అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రైతులను శాలువాతో సన్మానించి, స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు.వ్యవసాయ పెట్టుబడి సాయం కింద గత వారం రోజుల నుండి 1 ఎకరా నుండి 8 ఎకరాల వరకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తోందన్నారు. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తూ సబ్సిడీ, బోనస్, వివిధ వ్యవసాయ సంక్షేమ పథకాలతో రైతన్నకు సహాయం చేస్తోందని అన్నారు.ప్రతి రైతు కళ్ళల్లో ఆనందం చూసేందుకు వ్యవసాయానికి పెట్టుబడి సహాయం కింద “రైతు భరోసా” పథకం ద్వారా సంవత్సరానికి ఎకరాకు రూ. 12,000 చొప్పున అందిస్తుందని గుర్తు చేశారు. రైతు భరోసా, రైతు భీమా పథకాల ద్వారా రైతులకు భరోసా కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వంగా పేరు తెచ్చుకుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో రైతులు సంతోషంగా జీవిస్తున్నారని, రేవంత్ రెడ్డి నాయకత్వం అండగా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. రైతాంగానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్న రైతు ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో రైతులు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి గౌడ్, మదుపు మోహన్, బోనాల మురళి, అమ్మిడిశెట్టి కనకయ్య, దుర్గమ్మ, అంజయ్య, గురుమురళి, ప్రభాకర్, చంద్రయ్య, రావునేని సంపత్, గుండ మల్లేశం, సుంకె రాజు, బండపల్లి చందు, పెంట శేఖర్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాళేశ్వరం పై అసత్య ప్రచారాలు మానుకో రేవంత్ రెడ్డి!



**జనసైన్యం సిటి**

బుధవార నాడు ప్రెస్ నోట్ విడుదల చేసి పిన్నిట్టి అబ్బిరెడ్డి, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కాముని ఉమేష్ చంద్ర, కొండం రవీందర్ రెడ్డి లతో కలసి ములకల కనకరాజు మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయని అన్నారు. వంద పిల్లర్లలో రెండు పిల్లర్లకు సమస్య ఏర్పడిందని చెప్పి మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టును విఫలమైన ప్రాజెక్టుగా చిత్రీకరించడం సరైన విధానం కాదని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ పాలనలో కరువు పరిస్థితులు ఏర్పడిన సందర్భాలు ప్రజలకు గుర్తున్నాయని, గత 70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు శాశ్వత సాగునీటి పరిష్కారం చూపలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు ఈ ప్రాంతం తీవ్ర నీటి కొరతతో, కరువు పరిస్థితులతో ఇబ్బందులు ఎదుర్కొందని గుర్తు చేశారు.మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా గోదావరి జలాలను ఎత్తిపోసి లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో తెలంగాణ వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పు వచ్చిందని తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావు మూడు సంవత్సరాల పాటు నిరంతరం శ్రమించి కాళేశ్వరం నిర్మాణాన్ని వేగవంతం చేశారని, కొండపోచమ్మ సాగర్ వరకు గోదావరి నీటిని తీసుకువచ్చి తెలంగాణను సస్యశ్యామలం చేయడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టులో రెండు పిల్లర్ల వద్ద ఏర్పడిన సమస్యను సాంకేతికంగా పరిష్కరించే అవకాశం ఉందని, అక్కడ కాఫర్ డ్యాం నిర్మించి గోదావరి జలాలను రైతులకు అందించే చర్యలు ప్రభుత్వం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రాజకీయాలకు అతీతంగా కాళేశ్వరం ద్వారా సాగునీటిని అందించి రాష్ట్రాన్ని కరువు పరిస్థితుల నుంచి కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇట్టి కార్యక్రమంలో ములకల కనకరాజు, పిన్నింటి అబ్బి రెడ్డి, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, కాముని ఉమేష్ చంద్ర, కొండం రవీందర్ రెడ్డి, మిట్టపల్లి సుధాకర్, పర్శరాములు తదితరులు ఉన్నారు.

## వెలిచాల గ్రామంలో ఘనంగా పోలీస్ - మీ కోసం కార్యక్రమం

**జనసైన్యం సిటి**




కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వెలిచాల గ్రామం, రామడుగు మండలంలో బుధవారం “పోలీస్ మీ కోసం” అవగాహన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన 40 సీసీటీవీ (జజుు) కెమెరాలను పోలీసు ఉన్నతాధికారులు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సదస్సుకు గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు దాదాపు 500 మందికి పైగా భారీ సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడిన పోలీస్ కమీషనర్, శాంతిభద్రతల పరిరక్షణలో మరియు నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానం, ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యతను వివరించారు.

వాటిలో ముఖ్యంశాలు:

సాంకేతికతతో నిఘా - సీసీటీవీల ఏర్పాటు: వెలిచాల గ్రామంలో పాత కెమెరాల స్థానంలో నలభై అధునాతన సాంకేతికతతో కూడిన కొత్త సీసీటీవీ కెమెరాలను అమర్చడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామం, పట్టణం, మరియు కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని ప్రతి మూల సీసీటీవీ నిఘా నీడలోకి తీసుకురావడమే పోలీసుల ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కమిషనరేట్ పరిధిలో లోపాలను అధిగమిస్తూ మరో 700 కొత్త కెమెరాలను అమర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు.

సైబర్ నేరాలు ఢ గేమ్స్ పై అవగాహన: ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాల (Cyber Crimes) పట్ల, వాటి వల్ల జరిగే నష్టాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, యువత ఆన్‌లైన్ గేమింగ్ (Gaming Addictions) బారిన పడి ఆత్మహత్యలకు పాల్పడటం లేదా డబ్బులు నష్టపోవడం వంటి ఘటనలు కరీంనగర్ జిల్లాలో కూడా వెలుగు చూస్తున్నాయని, ఈ విషయంలో తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలని ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.

మత్తు పదార్థాల నిర్మూలన: యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్ (Drugs) మరియు ఇతర మత్తు పదార్థాల అలవాట్లకు దూరంగా ఉండాలని, గ్రామీణ ప్రాంతాల్లో వీటి సరఫరా లేదా వాడకంపై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.

రోడ్డు భద్రత - రహదారి నిబంధనలు: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు. వాహనదారులు, ప్రయాణికులు మరియు బాటసారుల భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను మరియు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఈ సదస్సు ద్వారా వివరించారు.రహవీర్ పథకం ద్వారా రోడ్డు ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి వారి ప్రాణాలు కాపాడితే ప్రభుత్వం అందించే 25 వేల రూపాయల పథకాన్ని గూర్చి అవగాహనా కలిపించారు.

ఈ అవగాహన కార్యక్రమం, సీసీటీవీల ఏర్పాటుకు సహకరించిన, స్థానిక సర్పంచ్ వీర్ల నర్సింగ రావు, గ్రామ ప్రజాప్రతినిధులకు, అలాగే గ్రామ ప్రజలందరికీ పోలీస్ శాఖ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, యాంటీ నార్కోటిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ రఫీక్, రామడుగు ఎస్సై రాజు మరియు స్థానిక సర్పంచ్ వీర్ల నర్సింగ రావుస్థానిక పోలీస్ సిబ్బంది, మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## సాయి మానేరు పాఠశాలలో ఘనంగా స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు







**జనసైన్యం సిటి**

కరీంనగర్ మంకమ్మతోటలోని సాయి మానేరు పాఠశాల'లో బుధవారం స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలను నిర్వహించారు. దేశంలో ప్రజాస్వామ్య పద్ధతిలో సాధారణ ఎన్నికలు ఏ విధంగా జరుగుతాయో, అదే తరహాలో పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ పద్ధతిని ఏర్పాటు చేసి విద్యార్థి ఎన్నికలను నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ఉదయం నుంచే క్రమశిక్షణతో క్యూలైన్లలో నిలబడి ఓటు హక్కుపై పూర్తి అవగాహనతో తమ ఓట్లను వేశారు. ఎన్నికల ప్రక్రియలో విద్యార్థులతో పాటు మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి, డైరెక్టర్ కడారి సునీతా రెడ్డిలు సైతం పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులలో చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన, బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించడానికే పాఠశాల స్థాయిలో ఎన్నికలను నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా భవిష్యత్తులో దేశానికి మంచి పౌరులుగా ఎదగడానికి పునాది పడుతుందన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ పాఠశాల అభివృద్ధికి, క్రమశిక్షణకు ఎన్నుకోబడిన విద్యార్థులు తోడ్పడాలని పిలుపునిచ్చారు. పాఠశాల నాయకత్వ బాధ్యతల కోసం జరిగిన ఈ ఎన్నికల్లో విద్యార్థులు ఈ క్రింది కీలక పదవులకు తమ ప్రతినిధులను ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. హెడ్ బాయ్, హెడ్ గర్ల్, స్పోర్ట్స్ కెప్టెన్, కల్చరల్ కెప్టెన్, జనరల్ కెప్టెన్, హౌజ్ కెప్టెన్లు, వైస్ కెప్టెన్లను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జి సరితా రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ఓటు హక్కు వినియోగంపై చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

## తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు సమావేశనికి హాజరైన జె. ఎన్టీ యూ. హెచ్ ఉద్యమ నాయకులు.



**జనసైన్యం సిటి**

హైదరాబాద్ లోని తెలంగాణ అమరుల స్మారక భవనంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఉద్యమకారుల గుర్తింపు సమావేశం జరగగా కమిటీ సభ్యులు అయిన కె. కేశవరావు, ప్రొపెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, రాములు నాయక్, శోభన్ రెడ్డి ల కమిటీ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీ లో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి నియమ నిబంధనలు సలహాలు సూచనల కోసం సమావేశం ఏర్పాటు చేయగా జెఎన్టీయూహెచ్ నుండి ఎరవెల్లి జగన్, డా. కరుణాకర్ రెడ్డి, అశోక్ గౌడ్, అప్పల శ్రీకాంత్, శ్రీను నాయక్ లు పాల్గొని ఉద్యమకారులకు సరైన న్యాయం చేయాలనీ, ఉద్యమం చేసి అనేక రకాలుగా ఇబ్బందాలు పడుతున్న ఉద్యమకారులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలిగించి కాంగ్రెస్ పార్టీ మేనిపెస్టో లో పెట్టిన హామీలు అన్ని నెరవేర్చాలని దానికి సంబంధించిన చర్చలో సరైన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

కమిటీ సభ్యులు మాట్లాడుతు అందరు సూచనలు సలహాలు పరిగినలలోకి తీసుకోని తుది నివేదిక తయారు చేసి ప్రభుత్వం ద్వారా న్యాయం చేపిస్తామని కమిటీ సభ్యులు తెలియజేసారు.

## టెహ్రాన్‌లో ఖమేనీ అంత్యక్రియల ఊరేగింపు: శోకం, ప్రతీకారం, రాజకీయ సందేశం



డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్



అమెరికా, ఇజ్రాయెల్ ఊహించని దానికి భిన్నంగా టెహ్రాన్ వీధులు మరోసారి ఒక పెద్ద రాజకీయ-సామాజిక ప్రదర్శన వేదికగా మారాయి. ఇరాన్ మాజీ సుప్రీం నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల సందర్భంగా లక్షలాది మంది నల్ల దుస్తుల్లో వీధుల్లోకి రావడం కేవలం ఒక నాయకుడికి వీడ్కోలు చెప్పే కార్యక్రమం మాత్రమే కాదు.

అది ఇరాన్ సమాజంలో దాగి ఉన్న భక్తి, జాతీయత, ప్రతీకారం, అలాగే తమ రాజ్యానికి విధేయత అనే అనేక పొరల భావోద్వేగాల సమ్మేళనం. ఈ దృశ్యం పశ్చిమ దేశాలకు ఒక స్పష్టమైన సందేశాన్ని పంపింది: ఇరాన్‌ను కేవలం ఆంక్షలు, దాడులు, లేదా నాయకత్వ మార్పుల ద్వారా అంచనా వేయడం సులభం కాదు.

ఈ అంత్యక్రియల ఊరేగింపు మొదటగా ఒక మతపరమైన ఆచారంలా కనిపించినా, దాని రాజకీయ ప్రాధాన్యం చాలా ఎక్కువ. ఖమేనీ పార్థివ దేహాన్ని జాతీయ పతాకంతో కప్పడం, ఆయన కుటుంబ సభ్యుల శవపేటికలను కూడా అదే వాహనంలో ఉంచడం, వాహనాన్ని పవిత్ర స్థలాల అలంకరణను తలపించేలా తీర్చిదిద్దడం... ఇవన్నీ ఒకే సందేశాన్ని ఇస్తాయి. వ్యక్తిగత మరణాన్ని జాతీయ గౌరవంతో, కుటుంబ విషాదాన్ని సామూహిక త్యాగంతో కలిపి చూపించడం ద్వారా ఇరాన్ ప్రభుత్వం ఈ ఘటనను దేశ బలానికి ప్రతీకగా మలిచింది. ఇది యాదృచ్ఛికం కాదు. ఇరాన్ రాజకీయ సంస్కృతిలో శోకం అనేది తరచుగా ప్రతిఘటనకు, ఐక్యతకు, మరియు చారిత్రక న్యాయానికి సంబంధించిన భాషగా మారుతుంది.

ఈ సందర్భంలో ప్రజల స్పందన కూడా గమనించదగినది. టెహ్రాన్‌లోని ఆజాది స్క్వేర్ నుంచి అనేక కిలోమీటర్ల మేర లక్షల సంఖ్యలో జనసందోహం కనిపించడం, 2020లో ఖాసిం సొలేమానీ అంత్యక్రియల సమయంలో కనిపించిన భారీ హాజరును కూడా మించిందని వార్తలు చెబుతున్నాయి. అధికారిక గణాంకాలు లేకపోయినా, ఈ స్థాయి హాజరు ఇరాన్‌లో నాయకుల పట్ల ఉన్న భావోద్వేగ బంధాన్ని సూచిస్తుంది. పశ్చిమ దేశాలు తరచుగా ఇలాంటి జనసందోహాన్ని కేవలం రాష్ట్ర ప్రేరేపిత సమీకరణగా చూస్తాయి. కానీ వాస్తవం అంత సులభం కాదు. ఇరాన్‌లో మతం, జాతీయత, విప్లవ చరిత్ర, వారి కుటుంబ గౌరవం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. అందువల్ల ఒక నాయకుడి మరణం ప్రజలకు వ్యక్తిగత నష్టంలా అనిపించవచ్చు.

ఇక్కడ ముఖ్యమైన అంశం కుటుంబ పట్ల గౌరవం. శవపేటికలను తాకేందుకు ప్రజలు ప్రయత్నించడం, తమ స్కార్ఫ్‌లు, వస్తువులను వాహన సిబ్బందికి అందించి వాటిని శవపేటికలకు తాకించి తిరిగి తీసుకోవడం వంటి చర్యలు ఇరాన్‌లో పవిత్ర ఆశీర్వాదంగా భావించే సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తాయి. ఇది కేవలం ఆచారం మాత్రమే కాదు. అది నాయకుడి కుటుంబాన్ని కూడా పవిత్ర వలయంలోకి చేర్చే సామాజిక సంకేతం. ఇరాన్ రాజకీయ సంస్కృతిలో నాయకుడు వ్యక్తిగత వ్యక్తి మాత్రమే కాదు, ఒక చారిత్రక ప్రతీక. ఆయన కుటుంబం కూడా ఆ ప్రతీకలో భాగమే. అందుకే కుటుంబ సభ్యుల మరణం ప్రజల్లో మరింత లోతైన భావోద్వేగాన్ని రేకెత్తిస్తుంది.

అంత్యక్రియల సమయంలో వినిపించిన "ప్రతీకారం" నినాదాలు కూడా ఈ సందర్భాన్ని మరింత రాజకీయంగా మార్చాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహులను హతమార్చటమే తమ లక్ష్యమని ఇరాన్ ప్రజలు ముక్తకంఠంతో ప్రతినపూనారు. వారు అమెరికా, ఇజ్రాయెల్ దేశాలపై ప్రతీకారం తీర్చుకోవాలని పిలుపులు రావడం, ఇరాన్ ప్రజల్లో ఉన్న ఆగ్రహాన్ని మాత్రమే కాదు, దేశీయ ఐక్యతను కూడా చూపిస్తుంది. శత్రువును స్పష్టంగా గుర్తించడం ద్వారా సమాజం తన అంతర్గత విభేదాలను తాత్కాలికంగా పక్కన పెట్టగలదు. యుద్ధం, ఆంక్షలు, మరియు విదేశీ దాడుల నేపథ్యంలో "బాహ్య శత్రువు" అనే భావన ప్రజలను ఒకే భావోద్వేగ వేదికపైకి తీసుకువస్తుంది. ఇది ఇరాన్ ప్రభుత్వానికి రాజకీయంగా ఎంతో ఉపయోగకరం. అయితే ఈ భారీ జనసందోహాన్ని పూర్తిగా సహజమైన ప్రజా స్పందనగా మాత్రమే చూడటం కూడా సరైంది కాదు. ఇరాన్‌లో రాష్ట్ర యంత్రాంగం, మత సంస్థలు, మరియు భద్రతా వ్యవస్థలు ఇలాంటి కార్యక్రమాలను సమర్థవంతంగా సమన్వయం చేస్తాయి. ప్రజల నిజమైన శోకం, ప్రభుత్వ ప్రదర్శనాత్మక శక్తి, మరియు మతపరమైన ఆచారాలు కలిసి ఒక పెద్ద దృశ్యాన్ని సృష్టిస్తాయి. అందువల్ల ఈ ఊరేగింపు ఒకవైపు ప్రజా భావోద్వేగానికి ప్రతిబింబం అయితే, మరోవైపు రాష్ట్రం తన బలాన్ని ప్రపంచానికి చూపించే వ్యూహాత్మక ప్రదర్శన కూడా.

ఇరాన్-అమెరికా చర్చలు కొనసాగుతున్న సమయంలో ఈ అంత్యక్రియలు జరగడం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ఒకవైపు యుద్ధానికి శాశ్వత ముగింపు కోసం చర్చలు, మరోవైపు వీధుల్లో ప్రతీకార నినాదాలు...ఈ ద్వంద్వం ఇరాన్ విదేశాంగ విధానంలోని సంక్లిష్టతను చూపిస్తుంది. ఇరాన్ ఒకేసారి చర్చలకు సిద్ధంగా ఉండగలదు, అదే సమయంలో ప్రతిఘటనను కూడా ప్రదర్శించగలదు. ఈ ద్వంద్వ వైఖరి పశ్చిమ దేశాలకు అర్థం చేసుకోవడం కష్టం. కానీ ఇరాన్ దృష్టిలో ఇది బలహీనత కాదు; అది వ్యూహాత్మక స్థైర్యం.

చివరికి, ఖమేనీ అంత్యక్రియల ఊరేగింపు ఇరాన్ ప్రజలు తమ దివంగత నేతల పట్ల చూపే భక్తిని, వారి కుటుంబాల పట్ల కలిగే గౌరవాన్ని, మరియు జాతీయ గౌరవాన్ని కాపాడుకోవాలనే సంకల్పాన్ని మరోసారి ప్రపంచానికి చూపించింది. అమెరికా, ఇజ్రాయెల్ ఆశించినట్లుగా ఇరాన్ సమాజం భయంతో మౌనంగా ఉండలేదు. బదులుగా, శోకాన్ని రాజకీయ శక్తిగా మార్చుకుంది. ఈ దృశ్యం ఇరాన్‌లో నాయకత్వం కేవలం పాలనకు సంబంధించినది కాదని, అది విశ్వాసం, త్యాగం, మరియు సామూహిక జ్ఞాపకానికి సంబంధించినదని స్పష్టం చేసింది. అందుకే ఈ అంత్యక్రియలు ఒక వ్యక్తికి వీడ్కోలు మాత్రమే కాదు; ఇరాన్ జాతీయ మనస్తత్వానికి ఒక బలమైన ప్రకటనగా నిలిచాయి.




# ప్రజా సమస్యలపై ఉద్యమించాలి




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను సమీకరించి ఐక్య ఉద్యమ పోరాటాలు నిర్వహించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. బుధవారం రోజున సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగింది.సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కూలీల పొట్ట గొట్టే వి బి జి రాంజీ పథకం రద్దు అయ్యే వరకు ఉద్యమించాలన్నారు, కార్మికులను కట్టు బానిసలుగా చేసి కార్పొరేట్లకు అనుకూలమైన నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తును ప్రైవేటుపరం చేసే కుట్రలో భాగంగా మూడవ డిస్కం తెస్తున్నారని ముమ్మాటికి ఇది ప్రజా వ్యతిరేక చర్య అన్నారు. రైతు డిస్కం కు 35 వేల కోట్ల రూపాయలు విద్యుత్ బకాయిలు వేశారని, ప్రభుత్వ బిల్లింగ్ లకు, మిషన్ భగీరథ, సోలార్ కు, రైతులకు ఉచిత విద్యుత్ కోసం అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు.మూడో డిస్కం భవిష్యత్తులో పూర్తిగా ప్రైవేటు పరం చేసే ఆలోచనలతో తెస్తున్నారని, రైతులకు భవిష్యత్తులో ఉచిత విద్యుత్తు అందనీ ద్రాక్ష అవుతుందన్నారు. విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్తును ప్రైవేటుపరం కాకుండా ప్రభుత్వం ఆధీనంలో ఉండే విధంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రైతులకు నష్టం కలిగించే విధానాలను పాలకవర్గాలు విడనాడాలని, యూరియా యాప్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 33 వారి వంగడాలను సన్న రకం కింద నోటిఫై చేసి తీరా ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన తర్వాత కేవలం ఏడురకాల వారి వంగడాలు మాత్రమే పండించిన వారికి బోనస్ చెల్లిస్తామని ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ఏడు రకాల వరి వంగనాలు ప్రాసెసింగ్ లో అవినీతి అక్రమాలు పెద్ద ఎత్తున చోటు చేసుకుంటున్న సంబంధిత అధికారులు ఎంత మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజలకు విద్య మరియు వైద్యం అందని ద్రాక్షలా మారుతున్నాయని, ప్రభుత్వాలు విద్యా, వైద్య రంగాలను బలోపేతం చేసి అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు మరియు ఆసుపత్రుల్లో అవసరమైన సౌకర్యాలు, సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని పేర్కొంది. ఫలితంగా పేద ప్రజలు ప్రైవేట్ విద్యా సంస్థలు, కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తూ అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.
ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ మరియు వైద్య సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలి, గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య, పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొంది. విద్య, వైద్యం హక్కులుగా అమలు చేయాలని, వాటిని వ్యాపార వస్తువులుగా మార్చే విధానాలను విరమించుకోవాలన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని పేదలకు మెరుగైన విద్యా, వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.ప్రైవేటు విద్యా, వైద్య సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం చేయాలన్నారు.జమ్మికుంట పట్టణంలోని పలు కాలనీలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని వర్షాకాలం ప్రారంభమైన గత పాలకులు ఇచ్చిన హామీలు నెరవేరకపోగా నూతన పాలకవర్గం ప్రజా సమస్యలు పరిష్కరించాలన్నారు.
నాయిని చెరువును మరో ట్యాంక్ బండ్ చేస్తామని గొప్పలు కొట్టిన పాలకులు అసంపూర్తిగా వదిలేసారని వెంటనే నిర్మాణం పూర్తి చేసి ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకురావాలన్నారు. లోతట్టు ప్రాంతమైన హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసుల దశాబ్దాల కన్నీటి కష్టాలు తీర్చాలన్నారు
ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి జక్కుల రమేష్ యాదవ్, మండల కమిటీ సభ్యులు బాసిర సంపత్ రావు, దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, రావుల ఓదెలు, క్రాంతి కుమార్, మధునయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోదాములను వెంటనే తరలించాలి



**జనసైన్యం సిటి**

కరీంనగర్ నగరంలోని గొదాంగడ్డ ప్రాంతంలో గల గిడ్డంగుల (వేర్ హౌజ్) కేంద్రాన్ని బుధవారం రోజున బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు సందర్శించారు. వేర్ హౌజ్ అధికారులు సిబ్బందితో కలిసి గోదాముల పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గోదాములలో ఉన్న ప్యాడీ (ధాన్యం) నిల్వల వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు, నిల్వ చేసిన ధాన్యాన్ని స్వయంగా తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం గిడ్డంగుల కార్యాలయంలో వేర్ హౌజ్ మేనేజర్ విజయతో గోదాంల తరలించడంతో పాటు చుట్టు ప్రక్కల డివిజన్ల ప్రజల ఇబ్బందులు, భారీ వాహనాల రాక పోకల వల్ల జరుగుతున్న ప్రమాదాలు, కాలుష్యం తదితర విషయాలను సుదీర్ఘంగా చర్చించారు. గోదాంల తరలింపు విషయాన్ని పై అధికారులతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లాలని వేర్ హౌజ్ మేనేజర్ విజయకు సూచించారు.
ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ.. గత 1966 వ సంవత్సరంలో ఈ గోదాములను ఏర్పాటు చేసినప్పుడు ఇది పట్టణ శివారు ప్రాంతంగా ఉండేదని గుర్తు చేశారు. అయితే, కాలక్రమేణా నగర విస్తరణతో ప్రస్తుతం ఈ గోదాముల చుట్టూ నివాస ప్రాంతాలు, కాలనీలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. "గోదాములకు నిత్యం వచ్చే భారీ వాహనాల (లారీల) వల్ల స్థానికంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో జరిగిన చాలా ప్రమాదాల వల్ల చాలా మంది మృతి చెందారని అన్నారు. అంతే కాకుండా, ఇక్కడి వాతావరణ కాలుష్యం కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అందుకే ఈ గోదాములను ఇక్కడి నుంచి సుదూర ప్రాంతాలకు తరలించాలన్నారు. గతం పది సంవత్సరాల నుండి గోదాంల తరలింపు పై స్థానిక ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టి లో పెట్టుకొని గతంలోనే డిల్లీలో సీడబ్లుసి చైర్మన్ కు గోదాంలను తరలించాలని వినతి పత్రాలు కూడ సమర్పించామని తెలిపారు. గతంలో 28 వేల మెట్రిక్ టన్నుల ప్యాడి నిల్వలు ఉండగా ప్రస్తుతం క్రమంగా 23 వేల మెట్రిక్ టన్నుల కు దగ్గిందన్నారు. అయినప్పటికీ గోదాంకు భారీ వాహానాల తాకిడి అధికంగా ఉందని... దీంతో చుట్టు ప్రక్కల డివిజన్ల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని తెలిపారు. గతంలో నగరానికి రైల్వే స్టేషన్ లేకపోవడంతో గోదాములను ఇక్కడ ఏర్పాటు చేసినప్పటికీ... ప్రస్తుత నగరానికి చక్కటి రైల్వే స్టేషను అందుబాటులో ఉన్నందున సంబంధిత గోదాములను రైల్వే స్టేషన్ సుదూర ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గోదాముల తరలింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. త్వరలోనే ఈ సమస్యను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెల్తామని...కేంద్ర ప్రభుత్వ పరంగా కూడా గోదాములను వేరే చోటుకు మార్చేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కోరడం జరుగుతుందని సునీల్ రావు స్పష్టం చేశారు.

# పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థుల హౌస్ ల ప్రారంభోత్సవ వేడుకలు

**జనసైన్యం సిటి**

స్థానిక నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో విద్యార్థుల హౌస్ ల ప్రారంభోత్సవ కార్యక్రమాలను పాఠశాలల అధినేత డా: ఇ. ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పాఠశాల క్రమశిక్షణలో భాగంగా మంకమ్మ తోటలోని పారమిత ఉన్నత పాఠశాల లో ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ విద్యాసంవత్సర ప్రారంభంలోనే విద్యార్దులలో నైపుణ్యాలు మరియు భాద్యతాయుతంగా భవిష్యత్తుకు తగిన విధంగా తయారవడానికి పాఠశాల ప్రారంబోత్సవ కార్యక్రమాన్ని హౌస్ సిస్టం ద్వారా విధ్యార్థులను చీతాస్, ఈగల్స్, టైగర్స్, లయన్స్, అనే పేర్లతో గ్రూపులుగా సిద్ధం చేసి ఒక్కొక్క గ్రూపుకు ఒక విద్యార్థి నాయకున్ని ఎంపిక చేసి విద్యార్డుల్లో పోటీతత్వాన్ని పెంచే కార్యక్రమాన్ని పాఠశాలల అధినేత డా: ఇ. ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సంధర్భంగా విధ్యార్థిని విధ్యార్థులు చేసిన కవాతు, మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. ఈ సంధర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ ప్రతి విద్యాసంవత్సరం విద్యార్థులు చీతాస్, ఈగల్స్, టైగర్స్, లయన్స్, అనే పేర్లతో హౌస్ లు (బృందాలు) గా ఏర్పడి విద్యా విషయాలలో గాని , ఆటలు పాటల విషయాలలో గాని, సాంస్కృతిక అంశాలలోగాని పోటీపడం జరుగుతుంది. తద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ, పట్టుదల, పోటీతత్వం, నాయకత్వ లక్షణాలు ఏర్పరచుకుని వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించుకుంటారు. ఈ సంధర్భంగా హౌస్ లకు తగిన సలహాలు సూచనలు ఇచ్చి చిన్నారులలో ఆత్మ విశ్వాసాన్ని కల్పించి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, రాకేష్ , వినోద్ రావు,వి.యు.యం.ప్రసాద్, హన్మంత రావు మరియు ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్ సమన్వయకర్తలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.









# అక్కన్నపేట మండల రైతు వేదికలో 100% సబ్సిడీతో పత్తి విత్తనాల పంపిణీ



**జనసైన్యం సిటి**

అక్కన్నపేట మండల రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు 100 శాతం సబ్సిడీతో పత్తి విత్తనాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హుస్నాబాద్ సొసైటీ డైరెక్టర్, అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర ప్రభాకర్ గారు రైతులకు విత్తనాలను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, నాణ్యమైన విత్తనాలను ఉచితంగా అందించడం ద్వారా రైతుల సాగు ఖర్చులను తగ్గించి, అధిక దిగుబడులు సాధించేలా కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల వ్యవసాయ అధికారులు, ఈవోలు, గండేపల్లి గ్రామ సర్పంచ్ బందరం శ్రీనివాస్, మండల నాయకులు మెడబోయిన శ్రీనివాస్, వల్లపు పరశురాములు, శ్రీనివాస్ గౌడ్, అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంగ రాకేష్తో పాటు రైతులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన వ్యవసాయ శాఖ అధికారులను రైతులు అభినందిస్తూ, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.